# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 135 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 05 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 135 05-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-





## మెగా డీఎస్సీ విజయవంతం..

### అడ్డంకులను అధిగమించామన్న మంత్రి లోకేశ్



## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం

హైదరాబాద్ జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హైదరాబాద్: ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడంతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్ట్ నుంచి శ్రీశైలానికి 98,290 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 875.90 అడుగులుగా ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.807 టిఎంసిలుగా కాగా ప్రస్తుతం నీటి నిల్వ 167.87 టిఎంసిలుగా ఉంది. విద్యుదత్పత్తి చేసి 67,318 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు.

## ట్రినిడాడ్‌లో మోదికి దక్కిన అత్యున్నత పురస్కారం



ట్రినిడాడ్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అంతర్జాతీయ అరుదైన గౌరవం లభించగా, ఇది ఆయన గ్లోబల్ లీడర్‌గా ఉన్న స్థాయికి మరో ముద్ర వేస్తోంది. కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో వారు తమ అత్యున్నత పౌర పురస్కారం అయిన "ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో" ను ప్రధానమంత్రి మోదీకి ప్రదానం చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

**ప్రపంచ నాయకుడిగా మోదీ గుర్తింపు**

ఈ పురస్కారం దేశ పౌరులకు మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయిలో మానవతా సేవలు అందించిన వ్యక్తులకు లభించేది. ప్రధాని మోదీ కి ఈ గౌరవం లభించడం ద్వారా ఆయన దార్శనిక నాయకత్వానికి, మానవతా

- తరువాయి 2లో..



### అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు

## పెరిగే అవకాశం ఉంది...

- శ్రేణులు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయన్న రేవంత్
- 2029 ఎన్నికల నాటికి కొత్త నాయకత్వం సిద్ధం కావాలని వ్యాఖ్య
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపు

హైదరాబాద్ జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణలో రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు వంటి కీలక మార్పులు రాబోతున్నాయని, వాటికి అనుగుణంగా కొత్త నాయకత్వం ఎదగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో జమిలి ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రాజకీయాలను ప్రభావితం చేయనున్నాయని తెలిపారు. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకుని 2029 ఎన్నికల నాటికి నూతన నాయకత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు. యువ నాయకులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కష్టపడాలని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను

- మిగతా 2లో..

### ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు

# పాసు పుస్తకాలు పంపిణీ




- పేదలకు ఇళ్ల స్థలాలపై రెవెన్యూ, మునిసిపల్, హౌసింగ్ మంత్రులతో సబ్ కమిటీ
- అభ్యంతరం లేని నివాస స్థలాకు డిసెంబర్ లోగా రెగ్యులరైజేషన్ పూర్తి
- 2027 డిసెంబర్ నాటికి రీ సర్వే 2.0
- భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్
- ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సూచనల ఆధారంగా నిర్ణయం
- ప్రోటోకాల్ విధుల నుంచి రెవెన్యూ సిబ్బందికి మినహాయింపు
- ఏ మంత్రి పర్యటన కు వెళితే ఆ శాఖ అధికారులే ప్రోటోకాల్ లో వెళ్లేలా ఆదేశాలు
- సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ శాఖపై రివ్యూలో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు

అమరావతి జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ శాఖ అనునిత్యం పనిచేయాలి, శాఖ పరిధిలో తెచ్చే ప్రతి కార్యక్రమం కూడా ఆ దిశగానే ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

- తరువాయి 2లో..





### తిరుపతి మొదటి ఘాట్ రోడ్డులో

## ఏనుగుల గుంపు కలకలం

తిరుమల, జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుపతిలోని మొదటి ఘాట్ రోడ్డులో ఏడో మైలు వద్ద ఏనుగుల గుంపు కనిపించింది. ఏనుగులు వాహనదారుల దగ్గరికి రావడంతో భయంతో వణికిపోయారు. వాహనదారులు సమాచారం మేరకు టిటిడి సిబ్బంది. అటవీ శాఖ అధికారులు అక్కడి చేరుకొని పెద్ద శబ్దాలు చేస్తూ ఏనుగులను అటవీ ప్రాంతంలోని తరిమేశారు. ఓ ఏనుగుల గుంపు అటవీ శాఖ సిబ్బందిపై దాడి చేసేందుకు ప్రయత్నించాయి. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఏనుగుల గుంపు అటవీ ప్రాంతంలోకి వెళ్లడంతో వాహనదారులు, అటవీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

## కేజీబీవీలో ఫుడ్ పాయిజన్.. 33 మంది విద్యార్థినులకు అస్వస్థత

### శ్రీ సత్యసాయి జిల్లాలో ఘటన



శ్రీసత్యసాయి జిల్లా, జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లాలోని సోమందేపల్లి మండలం పాపిరెడ్డిపల్లి కేజీబీవీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగింది. ఫుడ్ పాయిజన్‌తో 33మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో జిల్లా విద్యాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే కేజీబీవీ హాస్టల్‌కు

- మిగతా 2లో..



## సిఎం అభ్యర్థిగా దళపతి విజయ్

చెన్నై : తమిళనాడులో హీరో దళపతి విజయ్ గతేడాది రాజకీయ రంగ ప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ స్థాపించిన పార్టీ తమిళగ వెట్రి కళగం (టివికె) ఓ కీలక ప్రకటన చేసింది. ఈ ఎన్నికల్లో

- మిగతా 2లో..



### తెలంగాణతో సఖ్యతతోనే

## ముందుకు సాగుతాం నారా లోకేష్

మోదీయే నాకు స్ఫూర్తి... ఐటీ దిగ్గజ సంస్థలకు బంపర్ ఆఫర్

జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన నారా లోకేశ్

'రెడ్ బుక్' ఆధారంగా అక్రమార్కులపై చర్యలు తప్పవని హెచ్చరిక


అమరావతి జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టాటా మోటార్స్‌కు రూపాయికే

- మిగతా 2లో..

### హిమాచల్ ప్రదేశ్‌లో

## ముంచెత్తిన వరదలు.. 63 మంది మృతి



న్యూఢిల్లీ, జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఢిల్లీ: ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురవడంతో వరదలు పోటెత్తాయి. ఈ వరదల కారణంగా 63 మంది చనిపోగా పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దాదాపుగా రూ.400 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వరదలో మృతిచెందిన వారి సంఖ్య వందకు పైగా ఉంటుందని స్థానిక మీడియా అంచనా వేస్తోంది. మండి జిల్లా నుంచి 17, కాంగ్రా(13), చంబా(06), సిమ్లా(05) ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద మందికి పైగా గాయపడినట్టు సమాచారం. భయకరంగా వరదలు పోటెత్తడంతో వందలాది ఇండ్లు ధ్వంసం కావడంతో పాటు 14 వంతెనాలు కొట్టుకొనిపోయాయి. కొన్ని ప్రాంతాలలో కొండచరియలు విరిగిపడడంతో పాటు వేల మంది ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## ప్రకాశం జిల్లాలో.. తాగునీటి కష్టాలకు..

# చెక్

- రూ.1290 కోట్లతో నిర్మించే ప్రాజెక్ట్ కు పవన్ శంకుస్థాపన
- చిన్నప్పుడు రెండేళ్లు ఇక్కడే ఉన్నానన్న ఉప ముఖ్యమంత్రి
- కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉండేదని వెల్లడి
- ఫ్లోరైడ్ భయంతో ఆరు నెలలకే ఊరు వదిలి వెళ్లామన్న పవన్
- అప్పటి నుంచి ఇప్పటికీ తాగునీటి సమస్య ఉండటంపై ఆవేదన

మార్కాపురం – ప్రకాశం జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలతో తనకు వ్యక్తిగత అనుబంధం ఉందని, ఆ సమస్య తీవ్రత తనకు బాగా తెలుసని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మార్కాపురంలో నిర్మించే జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగునీటిని అందించే ప్రాజెక్టుకు నేడు పవన్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టును రూ.1,290 కోట్లతో చేపడుతున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ, తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చిన్నప్పుడు సుమారు రెండేళ్ల పాటు ఈ ప్రకాశం జిల్లాలోనే ఉన్నానని అన్నారు. ముఖ్యంగా కనిగిరి ప్రాంతంలో నివసించేవాళ్లమని పేర్కొన్నారు. అక్కడి నీటిలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందని, దానివల్ల మోకాళ్లు, వెన్నెముకలు వంగిపోయే ప్రమాదం ఉందని చెప్పారు.. ఈ విషయం తెలియడంతో, కేవలం 6 నెలల్లోనే తమ కుటుంబం ఆ ఊరు విడిచి వేరే ప్రాంతానికి వెళ్లామని వివరించారు. అప్పటి నుంచి ఇప్పటికీ ఆ ప్రాంతంలో తాగునీటి సమస్య కొనసాగడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ సమస్య కారణంగా అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై తనకు పూర్తి అవగాహన ఉందని, అందుకే ఈ సమస్య పరిష్కారానికి కట్టుబడి

- తరువాయి 2లో..



# సంపాదకీయం

## దలైలామా ఎంపిక.. భారత్‌కు పరీక్ష

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక భారత్‌కు దౌత్యపరమైన పరీక్షగా తయారైంది. వారసుడి ఎంపికకు తమ ఆమోద ముద్ర తప్పనిసరి అంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం ఇప్పటి దలైలామాదే తప్ప మరెవరికీ లేదని భారత్ స్పష్టం చేసింది. దలైలామా బుధవారం తన వారసుడి ఎంపికపై కీలక ప్రకటన చేస్తూ తన పునర్జన్మ (రీ ఇంకార్నేషన్)కు గుర్తింపు ఇచ్చే ఏకైక హక్కు తమ అధికారిక గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాను హెచ్చరిస్తూ స్పష్టం చేశారు. కొత్త దలైలామాను ఎంపిక చేయడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను ఆయన వ్యతిరేకించారు. అయితే దలైలామా ప్రకటనకు వెంటనే చైనా స్పందించింది. దలైలామా వారసుడిని ఎంపిక చేయడానికి తమ సెంట్రల్ గవర్నమెంట్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని పేర్కొంది.

ఈ పరిణామాల నేపథ్యంలో చైనా టిబెట్ మధ్య మరో కొత్త సంఘర్షణ మొదలవుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. దలైలామా పరంపరకు 600 ఏళ్ల చరిత్ర ఉంది. చైనా కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని వ్యవస్థ ఎంపిక కన్నా దలైలామాకే ఎంపిక అవకాశం కల్పించే నైతికతకు భారత్ మద్దతు ఇవ్వాల్సి ఉంది. భారత్ చైనా మధ్య టిబెట్ వివాదం సుమారు 70 ఏళ్లుగా నడుస్తోంది. 13వ శతాబ్ద కాలంనుంచి టిబెట్ తమ దేశంలో భాగంగానే ఉందని చైనా వాదిస్తోంది. 1950 అక్టోబరులో టిబెట్‌ను భారత్ ఆక్రమించుకోందని చైనా ఆరోపించడంతో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వం సలహాపై టిబెట్ అంశంపై దాదాపు చేతులెత్తేశారు. సైనిక సాయం లేకుండా టిబెట్‌కి ఎలాంటి ప్రయోజనం కలిగించాలన్నా నిర్ణయం తీసుకోవలసింది భారతేనని, టిబెట్ స్వతంత్రతకు గుర్తింపు అన్న ప్రసక్తే ఉండరాదని బ్రిటిష్ ప్రభుత్వం సూచించడంతో టిబెట్‌పై ఆధిపత్యాన్ని పరోక్షంగా చైనాకే నెహ్రూ విడిచిపెట్టారు.

1950లో సామ్యవాద ముసుగులో టిబెట్ విషయంలో చైనాను భారత్ వెనకేసుకు వచ్చిందన్న వాదనలు కూడా ఉన్నాయి. అప్పటి నుంచి టిబెట్‌పై సర్వాధికారం తమదేనని చైనా విర్రవీగుతోంది. 13వ దలైలామా 1912లో టిబెట్‌ను స్వతంత్ర ప్రాంతంగా ప్రకటించినా, 40 ఏళ్ల తరువాత చైనా టిబెట్‌పై దాడి చేసింది. 14 వ దలైలామా ఎంపిక ప్రక్రియ ప్రారంభమైన సమయంలో ఈ దాడి జరిగింది. ఆ యుద్ధంలో టిబెట్ ఓడిపోయింది. 1951 లోనే తమ నియంత్రణలోకి టిబెట్‌ను చైనా తెచ్చుకుంది. 1954లో చైనాతో భారత్‌కు కుదిరిన ఒప్పందంలో టిబెట్‌ను చైనాలోని ప్రాంతంగా గుర్తిస్తూ అంగీకరించింది. చైనా వేధింపులు తట్టుకోలేక 1959లో టిబెట్ నుంచి భారత్‌కు దలైలామా శరణార్థిగా వచ్చారు. ఆయనకు ఆశ్రయం కల్పించడంలో అప్పటి ప్రధాని నెహ్రూ ఎంతో సాయపడ్డారు. వేలాది మంది అనుచరులైన టిబెటన్లతో కలిసి హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు.

దలైలామాపై చైనా వేర్పాటువాది, తిరుగుబాటుదారుడు అనే ముద్రవేసింది. భారత్ చైనా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో భారతదేశ టిబెట్ విధానంలో మార్పు వచ్చింది. భారత ప్రభుత్వంతో కలిసి దలైలామా చురుకుగా వ్యవహరించడం చైనాకు నచ్చడం లేదు. చైనా గత కొన్నేళ్లుగా తదుపరి దలైలామా ఎంపిక తమదేనని వాదిస్తోంది. టిబెట్‌ను పూర్తి స్వయం ప్రాతిపదిక ప్రావిన్స్‌గా 'జిజాంగ్' పేరుతో వ్యవహరిస్తోంది. బౌద్ధమత మఠాలను తన అధీనంలో ఉంచుకుంది. బౌద్ధ భిక్షువులైన లామాలపై తమ పెత్తనం సాగించడానికి కఠినమైన నిబంధనలను విధిస్తోంది. 'జిజాంగ్‌లో మానవ హక్కుల కొత్త యుగం' పేరుతో శ్వేతపత్రాన్ని ప్రకటించి టిబెట్‌లోని చట్టపరమైన, మతపరమైన వ్యవహారాలకు రక్షణగామార్గదర్శకాలను సూచించింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దలైలామా ఎంపికకు మద్దతు ఇచ్చే విషయంలో ఆచితూచి వ్యవహరించవలసి ఉంటుంది. తాము నియమించే దలైలామాకే చట్టపరమైన అధికారం ఉంటుందని చైనా వాదిస్తోంది.

చైనాకు చెందిన పిఎల్‌ఎ వెస్టర్న్ థియేటర్ కమాండ్‌కు టిబెట్ రీజియన్‌లో గట్టి పట్టు ఉంది. ఇప్పుడు చైనాకు వ్యతిరేకంగా దలైలామా ఎంపిక జరిగితే తీవ్ర సంఘర్షణలకు దారి తీయవచ్చు. తమ చెప్పుచేతల్లో నడిచే దలైలామా ఉండాలని చైనా ఆరాటపడుతోంది. అయితే దలైలామా వ్యవస్థను రద్దు చేసే మార్గంలో చైనా వెళ్లే అవకాశం లేదు. అందువల్ల ప్రస్తుతం ఉన్న బౌద్ధుల్లో దలైలామాను ఎంపిక చేయడానికి 2016 లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వ్యవస్థను అనుసరించవచ్చు. దానికి అనేక మంది అర్హులమని పోటీపడితే బంగారు కలశంలో లాటరీ ద్వారా ఎంపిక చేయవచ్చు. చైనాలో పూర్వం టిబెట్ లామాలను ఎంపిక చేయడానికి బంగారు కలశం లాటరీ పద్ధతి అనుసరించేవారు. చైనాలో 1793లో ఈ పద్ధతి ఉండేది.

కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను అనుసరించే దలైలామాను రాజకీయ ప్రాధాన్యంలో గుర్తించవచ్చు. ఇంకా ప్రస్తుత దలైలామా ట్రస్ట్ గాడెన్ ఫ్రోడాంగ్ ఎంపిక చేసిన దలైలామాతో సన్నిహితంగా మసలే మరో దలైలామాను చైనా ఎంపిక చేసే అవకాశం కూడా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ నైతికపరంగా తమ దౌత్యవిధానానికి అనుగుణంగా రాజకీయ వ్యూహాత్మక మార్గం లో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. దలైలామా ట్రస్ట్‌కే అధికారం కేంద్రీకృతమైన ప్రస్తుత సమయంలో ఈ ఎన్నిక చిత్రం నుండి దూరంగా భారత్ ఉంటుందని అనుకోవడం అవివేకమే అవుతుంది. టిబెట్ బౌద్ధ సమాజానికి దలైలామాను ఎంపిక చేసుకునే మత స్వేచ్ఛను తప్పనిసరిగా ప్రోత్సహించాల్సిన నైతిక బాధ్యత భారత్‌దే.

## మెగా డీఎస్సీ విజయవంతం.. అడ్డంకులను అధిగమించామన్న మంత్రి లోకేశ్

**92.9 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు - త్వరలోనే డీఎస్సీ తుది 'కీ' విడుదల చేస్తామని వెల్లడి**

అమరావతి జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ పరీక్షల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. కేవలం 23 రోజుల వ్యవధిలోనే, అనేక అడ్డంకులను అధిగమించి ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వైసీపీ తీవ్రంగా కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. మొత్తం 31 కోర్టు కేసులు వేసి ప్రక్రియను నిలిపివేయాలని చూసినప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి పారదర్శకంగా, నిష్పాక్షికంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మెగా డీఎస్సీకి రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించిందని లోకేశ్ వివరించారు. మొత్తం 3.36 లక్షల మంది అభ్యర్థులు 5.77 లక్షల దరఖాస్తులు చేయగా, వారిలో 92.9 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారని వెల్లడించారు. ఎస్సీ ఉప వర్గీకరణ, స్పోర్ట్స్ కోటా వంటి అన్ని నిబంధనలను పక్కాగా అమలు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ మెగా డీఎస్సీ ప్రక్రియను విజయవంతం చేసిన విద్యాశాఖ అధికారులందరికీ ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తన అభినందనలు తెలిపారు. ఇప్పటికే ప్రాథమిక 'కీ'ని విడుదల చేశామని, అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత త్వరలోనే తుది 'కీ'ని కూడా విడుదల చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## ట్రినిడాడ్‌లో మోదికి దక్కిన అత్యున్నత పురస్కారం

విలువలకు, అంతర్జాతీయ సానుభూతికి అద్దం పడుతోంది.

**ప్రశంసల వర్షం కురిపించిన ట్రినిడాడ్ ప్రధాని**

ట్రినిడాడ్ ప్రధాని కమలా ప్రసాద్ బిస్సేస్సర్ మాట్లాడుతూ, ప్రపంచ నాయకుడిగా మోదీ అందిస్తున్న సేవలు, ప్రవాస భారతీయులతో ఆయనకున్న బలమైన అనుబంధం, ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆయన చూపిన మానవతా దృక్పథానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు కమలా ప్రసాద్ తెలిపారు. "మోదీ పర్యటన మాకు గర్వకారణం. ప్రపంచం గౌరవించే దార్శనిక నేతకు స్వాగతం పలకడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆమె అన్నారు. మోదీ ఒక పరివర్తనా శక్తి అని, ఆయన దార్శనిక విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించి, ప్రపంచపటంలో దేశాన్ని ఒక శక్తివంతమైన స్థానంలో నిలబెట్టారని కమలా ప్రసాద్ ప్రశంసించారు. కరోనా సంక్షోభ సమయంలో వ్యాక్సిన్ మైత్రి కార్యక్రమం ద్వారా తమ దేశంతో సహా చిన్న దేశాలకు కూడా వ్యాక్సిన్లు అందించి ఆదుకున్నారని గుర్తుచేశారు. "ఇది దౌత్యం కాదు, ఇది మానవత్వం, ప్రేమతో కూడిన బంధం" అని ఆమె అభివర్ణించారు.

**సాంస్కృతిక రాయబారిగా మొదలు %-% గ్లోబల్ లీడర్‌గా ఎదుగుదల**

కమలా ప్రసాద్ ఓ ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. 2002లో మోదీ ఒక సాంస్కృతిక రాయబారిగా తమ దేశానికి వచ్చారని, నేడు 140 కోట్ల మంది ప్రజల అధినేతగా, ప్రపంచం మెచ్చిన నాయకుడిగా తిరిగి రావడం విశేషమని ఆమె పేర్కొన్నారు. ఇటీవలే ప్రధాని మోదీ గయానా, డొమినికా, బార్బడోస్ దేశాల నుంచి కూడా అత్యున్నత పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే.

## ఆగస్టు నుంచి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

రెవెన్యూ శాఖ లో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపితే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని...గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు సాంత్వన చేకూర్చాలని సిఎం అన్నారు. ఈ విషయంలో గ్రామ స్థాయి ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయి అధికారి వరకు సాంకేతికతను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో ఫలితాలు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. శుక్రవారం సచివాయంలో రెవెన్యూ శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు రెండు గంటల పాటు సమీక్ష చేశారు. భూ సమస్యలు, ప్రజల అర్జీలు, రెవెన్యూ శాఖలో సేవలు సులభతరం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"అక్టోబర్ నాటికి ప్రతి ఒక్కరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ప్రభుత్వం వచ్చిన తరువాత 43.89 లక్షల మందికి కుల ధ్రువీకరణ ప్రతాల అందేజేశారు. మిగిలిన వారికి కూడా వీటిని అందించాలి. ఒకసారి ధృవీకరణ పత్రం పొందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్ గా ఆ డాటా ఆధారంగా కుల ధృవీకరణ పత్రం వచ్చేలా చూడాలి. ఎస్సీలకు స్మశాన వాటికల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలి. 363 హేబిటేషన్స్ కు స్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలి. దీనికి భూసేకరణ కోసం రూ. 137 కోట్లు అవసరం. వచ్చే రెండు మూడేళ్లలో పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలి అన్నారు.

**జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు**

"జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం గ్రాంట్స్ కింద ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. ఈ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఉండడంతో...ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంలో న్యాయపరమైన సలహాలు తీసుకోండి. రాష్ట్రంలో ఇల్లు, ఇంటి స్థలం లేని వాళ్లు ఉండకూడదు. రెండేళ్లలో అందరికీ ఇంటి స్థలం ఇవ్వాలి. అలాగే మరో రెండేళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. అంటే వచ్చే 4 ఏళ్లలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యాన్ని చేరుకోవాలి. ఇళ్ల స్థలాలకు ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు 99,390 మంది అప్లై చేశారు. దీని కోసం 2,051 ఎకరాలు అవసరం. మ్యానిఫెస్టో చెప్పినట్లు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కోసం భూ సేకరణ సేకరణ చేసి ఇద్దాం. అర్బన్ లో టిడ్కో ఇళ్లు ఇస్తాం....రూరల్ లో మూడు సెంట్ల తో స్థలాలు ఇద్దాం. దీనిపై క్యాబినెట్ రెవెన్యూ, హౌసింగ్, మునిసిపల్ మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేద్దాం" అని సిఎం అన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీపై అధికారులు మాట్లాడుతూ" కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత నిర్వహించిన 17600 రెవెన్యూ సదస్సుల్లో 1.85 లక్షల దరఖాస్తులు ప్రజల నుంచి వస్తే వీటిలో 1,85,049 పరిష్కారం అయ్యాయి. ఇంకా 668 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. అలాగే ఏడాదిలో రెవెన్యూ శాఖలకు సంబంధించి 4,50,603 గ్రీవియన్స్ వచ్చాయి. వీటిలో 3,99,645 పరిష్కారం చూపాం. ఆటో మ్యూటేషన్స్ లో 1.93 లక్షలు ధరఖాస్తులు వస్తే...వాటిలో 1.77 లక్షలు పరిష్కరించాం. ప్రజల అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నాం. అధికారుల స్థాయిలో పరిష్కరించలేని సమస్యలు, న్యాయపరమైన చిక్కులు ఉన్న సందర్భాల్లో ప్రజలకు వాటిపై వాస్తవాలు వివరిస్తున్నాం. గత ప్రభుత్వ అక్రమాలకు వేదికగా చేసుకున్న భూముల ఫ్రీ హోల్డ్ వ్యవహారంపై జీవోఎం 10 రకాల సూచనలు చేసింది. దీనిపై ఈ నెల 9వ తేదీన మరో మారు మంత్రుల సబ్ కమిటీ సమావేశం ఉంది అని అధికారులు వివరించారు. జీవోఎం ఇచ్చిన 10 సూచనల్లో 8 సూచనలకు సిఎం కూడా అంగీకారం తెలిపారు. దీనిపై మంత్రుల కమిటీలో మరింత చర్చించి ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. అక్టోబర్ నాటికి ఫ్రీ హోల్డ్ అంశానికి పూర్తి పరిష్కారం చూపాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు స్పష్టం చేశారు.

**సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు పూర్తి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గత ప్రభుత్వంలో జగన్ సర్వే రాళ్లపై తన బొమ్మలు ముద్రించుకున్నాడు. వీటికి సంబంధించి 77.9 లక్షల సర్వే రాళ్లపై పేర్లు, బొమ్మల తొలగింపు పూర్తి చేశారు. అలాగే సర్వే పూర్తయిన భూ యజమానులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను ఆగస్టు నాటికి అందచేయండి. ముద్రణ పూర్తి చేసి 21.86 లక్షల మందికి తొలివిడతగా పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వండి. ప్రతి పట్టా దారు పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్ తో పాటు....ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి భూ యజమాని తమ భూమి వివరాలు వ్యక్తి గతంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించాలి. ఆధార్ కార్డు తో సమగ్ర భూ వివరాలు రావాలి. తమ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియాలి. అదే విధంగా ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోలు, పాలసీలకు అనుసరించి....అన్ని ఉత్తర్వులతో కలిపి కొత్త రెవెన్యూ మాన్యువల్ ఆగస్టు నాటికి తేవాలి. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రైవేటు టీంతో ఆడిటింగ్ చేయాలి. అప్పుడు సమస్యల పరిష్కారం పై ఒక అంచనా వస్తుంది. అలాగే ప్రజలు అనధికారికంగా ఉంటున్న అభ్యంతరం లేని ప్రాంతాల్లో రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. డిసెంబర్ లోపు ఈ తరహా అన్ని ధరఖాస్తులు పరిశీలించి రెగ్యులరైజేషన్ పూర్తి చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ లో 56 సర్వీసులు ఉన్నాయి. వాడుకలో లేని సర్వీసులను తొలగించాలి. మన మిత్రలో 9 లక్షల మంది సర్వీసులు కోసం రిక్వెస్టులు పెట్టారు. అయితే సర్వీసులు పొందిన వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనేది కూడా చూడాలి. వారసత్వంగా వచ్చే భూములును పంచుకునే విషయంలో రూ.100 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఆ భూమి విలువ రూ. 10 లక్షల విలువైన ల్యాండ్ అయితే రూ. 100...ఆ పైన విలువైన ల్యాండ్ అయితే రూ. 1000 చెల్లించి సక్సెషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి గ్రామ వార్డు సిబ్బందికి అవసరమైన అధికారాలు ఇవ్వాలి. అలాగే రీసర్వే 2.0కు ఆర్థిక సమస్య రాకుండా చూడండి. కేంద్రం ఇచ్చే నిధులను రీ సర్వేకే ఇవ్వండి. డిసెంబర్ 2027 రాష్ట్రంలో ప్రతి గ్రామంలో రీ సర్వే 100 శాతం పూర్తి చేయాలి. రీ సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామ వార్డు సచివాలయాల్లో సర్వేయర్లను యథావిధిగా కొనసాగించాలి. ప్రతి మూడు నెలలకు దీనిపై సమీక్ష చేస్తాము. అదే విధంగా నాలా చట్టం రద్దుకు అవసరమైన కసరత్తు పూర్తి చేసి క్యాబినెట్ ముందుకు తీసుకురావాలి" అని సిఎం చెప్పారు.

**రెవెన్యూ వాళ్లకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు**

రెవెన్యూ అధికారులపై తీవ్రమైన పని ఒత్తిడి ఉంటుందని..దీని కారణంగా కూడా సేవల విషయంలో పూర్తి స్థాయి ఫలితాలు రావడం లేదని అధికారులు తెలిపారు. జిల్లాలకు, తమ ప్రాంతానికి ఏ మంత్రి వచ్చినా, మరే అధికారి వచ్చినా ప్రోటోకాల్ విధులు తాసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు చూస్తున్నారని.. దీని కారణంగా వారి అసలు పని మరుగున పడుతుందని సిఎం దృష్టికి తెచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని చెప్పారు. జిల్లాల్లో కూడా జిఎడి తరుపున ప్రోటోకాల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అన్నారు. దీని కోసం జిల్లా స్థాయిలో అవసరమైన విధంగా ప్రోటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు. మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు వాళ్ల శాఖ అధికారులు వెళితే సరిపోతుందని సిఎం అన్నారు. అలాగే డిప్యూటీ కలెక్టర్ పోస్టు అనేది పనిష్మెంట్ పోస్టు కాదని....వాళ్లకు అవసరమైన సదుపాయాలు కల్పించి వారితో పనిచేయించుకోవాలని సిఎం చెప్పారు.

**భూ వివరాలు కనిపించేలా పోర్టల్**

రెవెన్యూ శాఖ తీసుకువస్తున్న కొత్త పోర్టల్ గురించి రివ్యూ లో అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఏరకమైన ల్యాండ్ ను అయినా ఆ పోర్టల్ ద్వారా ఫిజికల్ గా చూడవచ్చు. పోర్టల్ లో సదరు ల్యాండ్ ను మార్క్ చేయగానే ఆ ల్యాండ్ యజమాని నుంచి సమస్త వివరాలు అక్కడ కనిపిస్తాయి. హద్దులతో సహా ఆ ల్యాండ్ వివరాలు తెలుసుకోవచ్చు. ఆ ప్రాంతంలో ఉన్న అడవులు, ప్రభుత్వ భూములు, రోడ్లు, నీటి ప్రాంతాలు, చెరువులు, ఆక్రమణల్లో ఉన్న స్థలాలు, వివాదాల్లో ఉన్న స్థలాల వివరాలు కూడా స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఎవరైనా భూమి అమ్మాలన్నా కొనాలన్నా కూడా పక్కాగా ఆ ల్యాండ్ ఎవరి పేరుతో ఉందో చూడా చూడవచ్చు అని అధికారులు సూచించారు. ఇతర శాఖలతో కూడా సమన్వయం చేసుకుని ఈ పోర్టల్ ను సమగ్రంగా తీసుకురావాలని సిఎం సూచించారు. దీనికి ఆలోచించి మంచి పేరు పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. గతంతో పోల్చుకుంటే రెవెన్యూ శాఖ పనితీరు కొంత గాడిన పడిందన్న సిఎం....ప్రజల సమస్యల పరిష్కారంలో, పూర్తి స్థాయి సంతృప్తి సాధించడంలో మరింత ఎఫెక్టివ్ గా పనిచేయాలని సూచించారు. సమీక్షలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ జి.జయలక్ష్మి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉంది...

ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. పార్టీ పదవులను తేలిగ్గా తీసుకోవద్దని, వాటితోనే రాజకీయంగా గుర్తింపు, గౌరవం లభిస్తాయని, భవిష్యత్తు ఎదుగుదలకు అవి పునాది వేస్తాయని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎన్నో విజయాలు సాధించిందని, దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జనగణనలో కుల గణనను చేర్చేలా చేయడంలో విజయం సాధించామని గుర్తుచేశారు. పార్టీ శ్రేణులంతా మల్లికార్జున ఖర్గేను స్ఫూర్తిగా తీసుకుని, సమష్టిగా పనిచేసి రెండోసారి కూడా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణతో సఖ్యతతోనే ముందుకు సాగుతాం నారా లోకేష్

భూమి కేటాయించిన స్ఫూర్తితో, ఏపీలోనూ అదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా, దిగ్గజ సంస్థలకు నామమాత్రపు లీజు ధరలకు భూములు కేటాయిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని లోకేశ్ అన్నారు. ఇందులో భాగంగా, ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు కేవలం ఒక్క రూపాయి లీజుపై 21.31 ఎకరాల భూమిని కేటాయించామని తెలిపారు. ఈ సంస్థ విశాఖపట్నంలో రూ. 1,582.98 కోట్ల పెట్టుబడితో క్యాంపస్ ఏర్పాటు చేసి, 8,000 ఉద్యోగాలు కల్పించనుంది. అదేవిధంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు కేవలం 99 పైసలకే 21.16 ఎకరాలు కేటాయించగా, ఆ సంస్థ రూ. 1,370 కోట్ల పెట్టుబడితో 12,000 ఉద్యోగాలు సృష్టించనుందని వివరించారు. ప్రపంచంలోని టాప్ 100 ఐటీ కంపెనీలకు సైతం ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

**మూడు రాజధానులపై స్పష్టత**

గత ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల ప్రణాళికపై మంత్రి లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మూడు రాజధానుల విధానానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ ఒక్క సీటు కూడా గెలవకపోవడమే ఇందుకు నిదర్శనమని, ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా, గ్లోబల్ కెమికల్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, కొత్త విమానాశ్రయం, దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**పొరుగు రాష్ట్రాలతో సఖ్యతకే ప్రాధాన్యం**

తెలంగాణతో నీటి వివాదాలపైనా లోకేశ్ మాట్లాడారు. తమ ప్రభుత్వం తెలంగాణ నుంచి ఏదీ దొంగిలించడానికి రాలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని స్పష్టం చేశారు. నీటి వృధాను అరికట్టి, ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులు నిర్మించడం ముఖ్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏపీకి ఎలాంటి అభ్యంతరం లేదని పునరుద్ఘాటించారు.

**'రెడ్ బుక్'..దోషులపై కఠిన చర్యలు**

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై తన వద్ద ఉన్న 'రెడ్ బుక్' గురించి లోకేశ్ ప్రస్తావించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, దోషులు ఎవరైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. కాకినాడ పోర్టు వంటి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, భూకబ్జాలు వంటి ఉదంతాలను ఆయన ఉదహరించారు. తమ పార్టీ ఎన్నడూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని, కానీ జగన్ రెడ్డి మాత్రం హింసను ప్రోత్సహించారని ఆరోపించారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో తమకు 94 శాతం సీట్లు ఇచ్చి, జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## ప్రకాశం జిల్లాలో.. తాగునీటి కష్టాలకు చెక్

ఉన్నానని స్పష్టం చేశారు. తాను ఎదుర్కొన్న సమస్యను ఇప్పుడు ప్రజాప్రతినిధిగా పరిష్కరించే అవకాశం రావడంపై పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

**కుత్తుకలు కోస్తాం అంటే సహించేది లేదు..**

గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని, తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి%ొా% తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు పవన్ కల్యాణ్.

## సిఎం అభ్యర్థిగా దళపతి విజయ్

తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్ ను ఎన్నుకున్నట్లు తాజాగా ఆ పార్టీ ప్రకటించింది. ఇక ఈ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని విజయ్ గతంలోనే స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజలు మద్దతు కూడగట్టేందుకు ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకూ విజయ్ రాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తున్నట్టు తెలుస్తోంది.

## కేజీబీవీలో ఫుడ్ పాయిజన్.. 33 మంది విద్యార్థినులకు అస్వస్థత

### శ్రీ సత్యసాయి జిల్లాలో ఘటన

అధికారులు చేరుకొని హాస్టల్‌లో తనిఖీలు చేశారు. రాత్రి సాంబార్ అన్నం తిన్నామని.. ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైనట్లు విద్యార్థినులు చెప్పారు. వారు తిన్న సాంబార్ అన్నం శాంపిల్స్‌ని అధికారులు సేకరించి పరీక్షకు పంపించారు. వాంతులు, విరేచనాలతో మరికొంత మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియడంతో ఆందోళన చెందుతున్నారు. అసలు ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందనే విషయంపై అధికారులు విచారణ చేస్తున్నారు.

# 'సుపరిపాలన తొలి అడుగు'లో ప్రజల వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల





**అల్లవరం,జూలై 04: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం మండలం, కోడూరుపాడు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వివరించారు. , ప్రజల సమస్యలను తెలుసుకొని, వినతులు స్వీకరించారుజ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు సత్యనారాయణ,రాయుడు రాంబాబు, పిల్లా ప్రసాద్, గుబ్బల రాంప్రసాద్, సోరపల్లి పుల్లారావు, మందపాటి లోవరాజు, నెల్లి వెంకటేశ్వరరావు, యాలాగన ఆదినారాయణ, వెనుమత్స శ్రీనివాసరాజు, రుద్రాజు చిట్టిరాజు నార్గాని శ్రీను, మామిడిశెట్టి శ్రీరామ్, తోట నరసింహారావు, దొమ్మేటి రామకృష్ణ, ముత్యాల బాబీ, పరసా కిరణ్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# మన్యం వీరుడు అల్లూరికి ఎమ్మెల్యే ఆనందరావు నివాళి




**అమలాపురం ,జూలై 04: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కొంకాపల్లి క్షత్రియ కల్యాణమండపం నందు మరియు కోడూరుపాడు గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, Dcms చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, గ్రామ కమిటీ నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, దాట్ల గోపిరాజు, మాజీ %ఎజూజూ% బొర్రా ఈశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, గొసంగి సత్యనారాయణ,రాయుడు రాంబాబు, పిల్లా ప్రసాద్, దున్నాల దుర్గా,గుబ్బల రాంప్రసాద్, సోరపల్లి పుల్లారావు, మందపాటి లోవరాజు, నెల్లి వెంకటేశ్వరరావు, యాలాగన ఆదినారాయణ, వెనుమత్స శ్రీనివాసరాజు, రుద్రాజు చిట్టిరాజు నార్గాని శ్రీను, మామిడిశెట్టి శ్రీరామ్, తోట నరసింహారావు, దొమ్మేటి రామకృష్ణ, ముత్యాల బాబీ, పరసా కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా తాటిపాక జంక్షన్

**రాజోలు జూలై 4(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ వారి ఆదేశాను సారం తాటిపాక (జంక్షన్) 4 రోడ్ల కూడలిని సర్వాంగ సుందరంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతోపాటు రాకపోకలు సులభతరం గా కొనసాగేందుకు ప్రత్యే క కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆర్డీవో కె మాధవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జిల్లా స్థాయి అధికారులతో కలిసి జంక్షన్ సుందరీక రణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ముందుగా కూడలి చుట్టు ప్రక్కల భూ ఆక్రమణలను గుర్తించి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచిం చారు. కళ తప్పిన కూడళ్లతో ఇంతకాలం బోసిపోయిన కూడళ్ళు కొత్త రూపు సంత రించుకోనున్నదన్నారు. కూడలి సర్వాంగ సుందరంగా ముస్తాబు కానున్నదన్నారు. పగలంతా వివిధ రకాల పెయింటింగ్లు, రాత్రంతా విద్యుత్ దీపాల వెలుగులతో నవ్య శోభ సంతరించుకుం టుందన్నారు అభివృద్ధికి ఆమడ దూరంలోఉన్న కూడలికి కొత్త కళను రానున్న దన్నారు ఆహ్లాదకరమైన వాతావరణం ఆహ్వానం తోఎటుచూసినా పచ్చని మొక్కలు, మనసుకు హత్తుకునే చిత్రాలు, మైమరిచిపోయేలా సుందరీకరించాల్సి ఉందన్నారు. రాత్రి వేళయితే మిళుమిళుకుమనే విద్యుత్ వెలుగులు కళ్లని జిగేల్ మనేలా ఏర్పాటు చేయాలన్నారు. కూడలిలో ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా జంక్షన్ ను తీర్చిదిద్దాలన్నారు. అన్ని రకాల వాహనాల పాదచా రుల రాకపోకలకు ఇబ్బం దులు తలెత్తకుండా అనువు గా తీర్చిదిద్దాలన్నారు. విశాలమైన రోడ్లు, ఆధునిక హంగులతో కూడలిని సుందరీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ బి.రాము, జిల్లా రవాణా అధికారి డి. శ్రీని వాసరావు, తాసిల్దార్ రాజోలు తాసిల్దార్ సిహెచ్ భాస్కర్, మామిడికుదురు తాసిల్దార్ పి సునీల్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నా రు.



## సుపరిపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన

**భీమవరం జూలై 04, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



గతంలో ఎన్నడూలేని విధంగా సుపరిపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని రాజ్యసభ మాజీ సభ్యురాలు, పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ అన్నారు. శు క్రవారం భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దుల రాము అధ్యక్షతన 3,10 వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారామలక్ష్మీ మాట్లాడుతూ విజనరీ ఉన్న వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఎలా ఉంటుందో సీఎం చంద్రబాబు చేసి చూపిస్తున్నారన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలన్నింటినీ మై టిడిపి యాప్ లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయడం ద్వారా వాటిని పరిష్కరించేందుకు మార్గం సుగమవుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూమన్నారు. పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, మెరగాని నారాయణమ్మ మామిడిశెట్టి ప్రసాద్, మైలాబత్తుల ఐజాక్ బాబు, ఎండి నౌషాద్, గంటా త్రిమూర్తులు పాల్గొన్నారు.

# డిప్యూటి ఎంపిడిఓగా డి.చిన్నఅబ్బులు



**ఆత్రేయపురం: జూలై 04, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆత్రేయపురం మండల డిప్యూటి ఎంపిడిఓగా డి. చిన్నఅబ్బులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా అడ్డతీగల మండలంలో పనిచేసి సాధారణ బదిలీల్లో భాగంగా ఆత్రేయపురం మండలం వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి తన అనుభవాన్ని వినియోగించుకొని సమర్థవంతంగా సేవలు అందిస్తానని డిప్యూటీ ఎంపిడిఓ చిన అబ్బులు తెలియజేశారు.

## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె విరమణ



**అమలాపురం, జులై 4(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్లో అన్ని పురపాలక సంఘములలో ఔట్సోర్సింగ్ మున్సిపల్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ జీతాల పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారం కొరకు గత 58 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించారు. ఎ.పి. ఇంజనీరింగ్ సెక్షన్ ఎంప్లాయిస్ యూనియన్లతో జరిగిన చర్చలలో భాగంగా యూనియన్ డిమాండ్స్ పై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, దీనిపై 10 రోజులలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందని హామీ ఇచ్చారు. మీరు నిర్వహించే సేవలు అత్యవసరమైయున్నందున మీరు చేయుచున్న సమ్మెను తక్షణమే విరమించవలసినదిగా కోరారు. రాష్ట్ర ఇంజనీరింగ్ సెక్షన్ యూనియన్ల పిలుపు మేరకు సమ్మెను తాత్కాలింగా విరమించడమైనదని మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు యెరుబండి వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమములో అమలాపురం యూనియన్ అధ్యక్షులు దంగేటి షణ్ముఖరావు, సభ్యులు యం.దుర్గార్జునరావు, నాగారపు శ్రీను, నంగి కృష్ణ, చిక్కాల కుమార్, దంగేటి కృష్ణ, గిడ్ల రమణ, జంగా నాని, రాయుడు మనోహర్, నల్లా శ్రీను , వాసంశెట్టి రాం నరేష్, జెట్టి శ్రీను, పి.అనిత తదితరులు పాల్గొన్నారు.




స్వర్ణాంధ్ర పి4 పై ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ ను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పాల్గొని వీక్షిస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురం, జులై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ

## 108 మంది పేదవారికి దుప్పట్లు, భోజనాలు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం జూలై 04, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద వివిఎంఆర్ కాపుమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం మోహన్ రంగ 78వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పేదవారికి నూతనవస్త్రాలు, భోజనాలు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అన్ని వర్గాల అభిమాన పాత్రుడిగా రంగ నిలిచారని, వారి త్యాగం మరువలేనిదని, వారి ఖ్యాతి చెదరదన్నారు. నిస్సహాయులకు, నిర్భగ్యులకు అండదండలుగా ఉంటూ వారికి నేనున్నానని నిలబడి పోరాటం చేసి అసువులు బాసిన వ్యక్తి మోహన్ రంగ అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. జనసేన పార్టీ నాయకులు బండి రమేష్ కుమార్, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ మాట్లాడుతూ తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన వ్యక్తి మోహన్ రంగ అని అన్నారు. అనంతరం 108 మంది పేదవారికి నూతనవస్త్రాలు, భోజనాలను అందించారు. వబిలిశెట్టి రామకృష్ణ, మోకా శ్రీనివాస్, వీరమల్లు శ్రీనివాస్, శ్రీనివాస్. బన్ను ప్రసాద్, జడ్డు శ్రీనివాస్, యర్రంశెట్టి శ్రీనివాస్, యర్రంశెట్టి బ్రహ్మాజీ, కె భాస్కరరావు, పాపోలు ఆంజనేయులు, నల్లం అన్నపూర్ణ , వెంకటలక్ష్మి, మీనాక్షి వల్లి, సంతోష్, సాధనాల చిన్న, పోనకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం 05 జులై 2025

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**రావులపాలెం, జూలై 04: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రావులపాలెం మండల పరిధిలోని వేదిరేశ్వరం గ్రామంలో స్థానిక హైస్కూల్‌లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వి. మురళీకృష్ణ, స్కూల్ చైర్మన్ మారే సుబ్బాయమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హెడ్‌మాస్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4న పాండ్రంగిలో జన్మించారు. చిన్నతనం లోనే ఆయనలో విప్లవ ఆలోచనలు మొలిచాయి. బ్రిటిష్ అధికారులను భయభ్రాంతులకు గురిచేసిన మహానుభావుడు. ఆయనకు నివాళులు అర్పించడం మన అదృష్టం అని పేర్కొన్నారు. చైర్మన్ మారే సుబ్బాయమ్మ మాట్లాడుతూ, కొంతమంది వ్యక్తులు దేశానికి చేసిన సేవల వలన ఎప్పటికీ మన గుర్తులలో నిలుస్తారు. అల్లూరి గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు. విద్యార్థులు ఆయన్ను ఆదర్శంగా తీసుకుని మంచి భావాలు విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం కూల్ చైర్మన్, పీఈటీ వై.ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్. రాంప్రసాద్, కె. ఈశ్వర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రావులపాలెం గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

## -గ్రామ సభలో జడ్పీటీసీ కుడిపూడి





**రావులపాలెం, జూలై 04: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రావులపాలెం గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జెడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన గ్రామసభ సమావేశం జరిగింది. ఈ సభకు ముఖ్య అథిదిగా వచ్చేసిన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలకు ఎలాంటి రాజకీయ వ్యత్యాసాలు లేకుండా ఐక్యతతో పనిచేయాలన్నారు. అలాగే గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పంచాయతీ కార్యదర్శి ఎక్ దుర్గాప్రసాద్ వివరించారు. గ్రామంలో కుక్కలు పెరిగిపోయాయని వాటిని నిర్మూలించాలని పలువురు గ్రామసభ దృష్టి సారి దృష్టికి తీసుకురాగా కుక్కలను చంపడానికి నిబంధనలు వర్తించవని అయితే కు.ని ఆపరేషన్లు చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని డాక్టర్ ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఎంపీటీసీ గూటం త్రిమూర్తులు, పంచాయతీ వార్డు సభ్యులు సఖినేటి వాకల రాజు, గెద్దాడ నాగేశ్వరరావు, ఖండవల్లి సీత, గ్రామ పెద్దలు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్లూరి, వంగవీటి విగ్రహాలకు నివాళులు అర్పించిన చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం: జూలై 04, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు ప్రజా నాయకుల విగ్రహాలకు నివాళులు అర్పించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా అత్రేయపురంలో ఉన్న అల్లూరి పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆత్రేయపురం రైతు భవన్ సమీపంలో ఉన్న మరొక విగ్రహానికి కూడా పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి సందర్భంగా రావులపాలెం మండలం గోపాలపురం సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి కూడా చిర్ల జగ్గిరెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం అదే ప్రాంతంలో గల జననేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూడా పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, వైయస్సార్సీపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నాయకుల ధ్యేయం, ప్రజల పట్ల ఉన్న కృతజ్ఞతా భావం, మహనీయుల సేవలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

# 'సుపరిపాలన తొలి అడుగు'తో మరిన్ని సంక్షేమ పథకాలు

## ఇంటింటికి తెలుగుదేశం డోర్ టూ డోర్ క్యాంపైనింగ్‌లో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**ఉప్పలగుప్తం, జూలై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మునుముందు చేయబోయే సంక్షేమాని, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు..ఇంటింటికి తెలుగుదేశం డోర్ టూ డోర్ క్యాంపైనింగ్ లో భాగంగా ఉప్పలగుప్తం మండలం, యస్.యానాం గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, మాజీ దేశం శెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, అయితాబత్తుల రాజశేఖర్, ఉలిశెట్టి దొరబాబు, పలచోల్ల బుజ్జి, అయితా బత్తుల అజయ్ సింగ్, దేంగేటి చిట్టిబాబు, పలప్రోలు పోతురాజు, నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, పండు వెంకటేశ్వరరావు, చీకట్ల ఏసుబాబు, పేయ్యాల దుర్గారావు, మధుర శ్రీను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# అల్లూరి స్ఫూర్తి అవగాహన నేటి యువతకు ఎంతో అవసరం

## అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు





**అమలాపురం, జూలై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అమలాపురం మండలం వన్నె చింతలపూడి గ్రామంలో అల్లూరి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమూడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మటా మహాలక్ష్మి ప్రభాకర్, మాజీ శ్రీమతి అధికారి చే వెంకటలక్ష్మి బాబ్జి, మాజీ బోర్ర ఈశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలమూరు ధర్మపాల్, ఎరుబండి వెంకటేశ్వరరావు, నడింపల్లి ఉదయబాబు, అమలాపురం టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ అమలాపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, వన్నెచ్చింతలపూడి టిడిపి గ్రామకమిటీ జంపన వెంకటేశ్వర రాజు, సర్పంచ్ శ్రీమతి నక్కా రాజారత్ననాగమణి కృష్ణ, దంతులూరి శ్రీనివాసరాజు, దంతులూరి వాసురాజు, నడింపల్లి రాంబాబురాజు, అలాటి బాలయోగి, పొత్తబాతుల శివ, మంథా ఫణి, రాజులపూడి భీముడు, బొర్రా వెంకటేశ్వరరావు, మరియు తదితరులు పాల్గొన్నారు



# సంక్షేమా అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడమే సుపరిపాలన తొలి అడుగు లక్ష్యం

## అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం, జూలై 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సంక్షేమా అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరేలానే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు అని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. తొలుత అల్లూరి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు,చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమూడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మటా మహాలక్ష్మి ప్రభాకర్, మాజీ శ్రీమతి అధికారి చే వెంకటలక్ష్మి బాబ్జి, మాజీ బోర్ర ఈశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలమూరు ధర్మపాల్, ఎరుబండి వెంకటేశ్వరరావు, నడింపల్లి ఉదయబాబు, అమలాపురం టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ అమలాపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, వన్నెచ్చింతలపూడి టిడిపి గ్రామకమిటీ జంపన వెంకటేశ్వర రాజు, సర్పంచ్ శ్రీమతి నక్కా రాజారత్ననాగమణి కృష్ణ, దంతులూరి శ్రీనివాసరాజు, దంతులూరి వాసురాజు, నడింపల్లి రాంబాబురాజు, అలాటి బాలయోగి, పొత్తబాతుల శివ, మంథా ఫణి, రాజులపూడి భీముడు, బొర్రా వెంకటేశ్వరరావు, మరియు తదితరులు పాల్గొన్నారు





## పలు గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**టీ.నర్సాపురం, జులై 4 (తెలుగురాష్ట్రం విలేఖరి):** టీ నర్సాపురం మండలం సాలి గూడెం గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు నగర్ లో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ మాట్లాడుతూ నాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా గిరిజన జనానికి అండగా ఉండి బ్రిటీషర్స్ గుండెల్లో గుబులు పుట్టించిన తరిమి కొట్టిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని ఆయన ఆశయాలు కొరకు యావత్ దేశం కట్టుపడాలన్నారు. నాడు సామ్రాజ్యవాదులను దేశం నుంచి తరిమితే నేడు అదే సామ్రాజ్యవాదులను దేశంలోకి మోడీ ప్రభుత్వం ఆహ్వానిస్తుందని సామ్రాజ్యవాదుల కనుసన్నుల్లో నడుస్తుందని విమర్శించారు దానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సిద్ధపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గూడెల్లి వెంకటరావు, మండల కమిటీ సభ్యులు అనుబోలు మురళి సూర్రావు, సరియ దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

## అల్లూరికి ఎస్టీ కమిషన్ చైర్మన్ నివాళులు



**రంపచోడవరం, జూలై4(తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకుని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ బొజిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశానికి స్వతంత్ర కోసం పోరాడిన మహా యోధులో అల్లూరి సీతారామరాజు ఒక్కడు అని మన్యం ప్రాంతంలో ఉండి బ్రిటిష్ వారిపై దండయాత్ర చేసి భారతదేశనికి స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ కరుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి తుర్రం బాబురావు, రంపచోడవరం బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు మడకం వరప్రసాద్ దొర,దేవీపట్నం మండల మాజీ మండల అధ్యక్షుడు ముత్యాల దొర, రంపచోడవరం మహిళా కార్యదర్శి కురసం వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి 126వ జయంతి వేడుకలు



**జగ్గయ్యపేట, జూల్కె 4, (తెలుగురాష్ట్రం విలేకరి):** జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ వీరత్వం, త్యాగం, దేశభక్తి అని చెప్పగానే గుర్తుకు వచ్చేది అల్లూరి సీతారామరాజు వ్యక్తిత్వం. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తుళ్లతుల్లాడించిన ఆయన పోరాటం ప్రతి భారతీయుని గర్వించాల్సిన అంశం. అల్లూరి చూపిన ధైర్యం, నాయకత్వం ఈనాటి యువతకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలి. అల్లూరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి, స్వతంత్రత కోసం ఆయన వేసిన పాదచిహ్నాల్లో నడవాలి అని అన్నారు. అలాగే, ఇప్పటి తరానికి సీతారామరాజు జీవితం ఒక పాఠశాల. యువతరం ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది దేశం కోసం, సమాజం కోసం సేవ చేసేందుకు ముందుకు రావాలి. అది నిజమైన నివాళి అని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్ నకిరేకంటి వెంకట్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ అన్వర్, బాబ్జి, గాలం శ్రీను, గింజుపల్లి కృష్ణ షేక్ అక్బర్, షేక్ ఖాసిం, గుమ్మ వెంకటేష్, మాతంగి దావీదు, మద్దుల ఉమా, పాటిబండ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా 2వ మహాసభలు జయప్రదం చేయండి




**ఏలూరు, జూలై 4 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** సిపిఐ జిల్లా 2వ మహాసభలు జయప్రదం చెయ్యాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ పిలుపినిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి సమావేశం బళ్ల కనక దుర్గారావు అధ్యక్షతన ఆర్ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందుఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళ వార్షికోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో సంస్థాగతమైన మహాసభలు నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. నేటి నుంచి మూడు రోజులు పాటు చింతలపూడి మండలంలో జరిగే ఏలూరు జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరాలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా రెండో మహాసభలు జయప్రదానికి ఏలూరు నుండి అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని చింతలపూడిలో జరిగే ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కొల్లూరి సుధారాణి, గొర్లి స్వాతి, ఎంఎ హకీ, కొండేటి రాంబాబు కొంపల్లి కృష్ణమాచార్యులు, కాటూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన రంగా 78వ జయంతి



**రాజమహేంద్రవరం, జూలై 4(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** స్థానిక దేవి చౌక్ లో గల కాపునాడు కార్యాలయం వద్ద రాజమండ్రి కాపునాడు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి మోహన్ రంగ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మధ్యతరగతి ప్రజల కోసం శ్రీవాణి డెంటల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో దంత వైద్య శిబిరం, అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి వైద్య శిబిరం, బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 500 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు వై శ్రీనివాస్, ఇతర నాయకులు, సంఘ పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల కాపునాడు అధ్యక్షులు గుదే రఘు నరేష్, రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు ముమ్మిడి వీరబాబు, రాజానగరం అధ్యక్షులు కాళ్ళ చక్ర రావు, రూరల్ అధ్యక్షులు దేశినీడి రాంబాబు, నగర ప్రధాన కార్యదర్శి వురింకల సతీష్, రూరల్ ప్రధాన కార్యదర్శి పిల్లా దుర్గాప్రసాద్, నగర ఉపాధ్యక్షులు రుద్ర దుర్గాప్రసాద్, కార్యదర్శులు ర్యాలీ రామకృష్ణ, తలారి శ్రీనివాస్, పార్లమెంట్ కార్యదర్శి దేవకివాడ చక్రపాణి, కార్మిక విభాగం అధ్యక్షులు నాగభూషణం, లాలాచెరువు గ్రామం కార్యదర్శి ఇంటి జయరాజ్, శంఖం జగదీష్, మునగాల భాస్కర్, నాయకులు రామినీడి మురళి, అల్లూరి శేషు నారాయణ, అడపా వరప్రసాద్, వడ్డీ రామకృష్ణ, యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోరిమిల్లి నాయుడు, రూరల్ కార్యదర్శి పసలపూడి లక్ష్మీనారాయణ, యువజన విభాగం శివ సాయి గణేష్, రాజానగరం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు బొమ్మల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే దేవుళ్ళు, ప్రజల కష్టాలే నా కష్టాలు.-ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం, జులై 4(తెలుగు రాష్ట్రం విలేఖరి):** కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం రుద్రంపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వివరించాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కోరారు. జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, రుద్రంపల్లి గ్రామంలో కనకదాస, వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామంలోని ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇక్కడే మిమ్మల్ని నాకు ఓటు వేసి గెలిపించమని అడిగా, నేడు అదే స్థలంలో ఏడాది పాలన పూర్తి చేసుకుని మీకు అందించిన సంక్షేమ పథకాలను తెలియజేసేందుకు వస్తున్నాము. దేశం మొత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాలలో విధ్వంసం అయిన రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఎలా అందిస్తున్నారని అడుగుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాడు నేడు అన్నారు ఎక్కడ చూసినా సగం చేసి వదిలేసారు. అలాంటి పాలనకు స్వస్తి పలికి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి అనైతిక పాలనకు చేదోడుగా ఉన్న అధికారులు ప్రభుత్వం మారింది అన్న విషయాన్ని గుర్తించుకోవాలని అధికారుల తీరు చాలా అధ్వానంగా ఉందని తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లేదంటే చర్యలు తీసుకుంటామని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను సంబంధిత శాఖ అధికారులకు తెలిపి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి నాయకులు కరణం రామ్మోహన్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, కుందుర్పి టిడిపి మండల అధ్యక్షులు ధనుంజయ, స్థానిక ప్రజాప్రతినిధులు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.


## ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి



**పోలవరం, జూలై 4(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండల కేంద్రంలో వంగవీటి మోహనరంగా జయంతిని కూటమి నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతనగూడెంలో నూతనంగా నిర్మించిన వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. గ్రామంలో బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చాంబర్ అధ్యక్షుడు పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పోలవరం కూటమి నాయకులు గునపర్తి చిన్ని, కొణతాల ప్రసాద్, కరిబండి నాగరాజు, పాదం ప్రసాద్, బుగ్గా మురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జేఎన్టీయూ 11 వ స్నాతకోత్సవం

**-జేఎన్టీయూ కార్యక్రమం -సమాచార శాఖ పెత్తనం -కావలసిన వారికే పాసులు -సాక్షికి పెద్ద పీట -కలెక్టర్ పై నెపం**







**కాకినాడ,జులై 4 (తెలుగురాష్ట్రం విలేకరి):** కాకినాడ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ పదకొండవ స్నాతకోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. యూనివర్సిటీ కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ విచ్చేసారు .ఆయన విజయవాడ నుంచి హెలికాప్టర్లో కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుని అక్కడ నుంచి జేఎన్టీయూ గెస్ట్ హౌస్ కి వెళ్లారు .కొద్దిసేపు విశ్రాంతి అనంతరం కాన్వకేషన్ జరిగే అల్యూమిని స్టేడియంకి విచ్చేసారు. హెలిపాడ్ వద్ద ఎమ్మెల్యే పంతం నానాజీ, రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు తదితరులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం పూర్తిగా జేఎన్టీయూ నిర్వహిస్తోంది. గురువారం వరకు కూడా జేఎన్టీయూ విసీ చాంబర్లో మీడియా సమావేశంలు నిర్వహించింది .ఎలాంటి ఆంక్షలు పెట్టలేదు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ పాల్గొనలేదు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని జిల్లా సమాచార శాఖ తన ఆధీనంలో తీసుకుంది. కేవలం సమాచార అధికారులకు సంబంధించిన కొద్ది మందిని మాత్రం ఎంపిక చేసి వారికి మాత్రమే పాసులు ఉన్నాయి.. మిగిలిన వారు రావడానికి లేదంటూ ఆంక్షలు విధించారు. జేఎన్టీయూ అధికారులు లోపల మూడు వరుసలు కేటాయించాము. మిగిలిన వారు బయట ఏర్పాటు చేసిన స్క్రీన్ వద్ద నుంచి కవర్ తీసుకోవాలని సూచించారు. కానీ తాము ఎంపిక చేసిన 23 మందికే సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ అగ్ర ప్రాధాన్యతిచ్చారు. అంతకుముందు ఆయనను ఈ కార్యక్రమం గురించి అడిగితే తమ చేతిలో ఏమీ లేదని చేతులెత్తేసారు. చివరి క్షణంలో కలెక్టర్ చెప్పారంటూ కార్యక్రమాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా పనిచేస్తున్న సాక్షి మీడియాకు పెద్దపీట వేశారు. సాక్షి పత్రిక, ఛానల్ కు కూడా దగ్గరుండి డిప్యూటీ డైరెక్టర్ పాసులు ఇప్పించారు. ఎలాంటి రాజకీయ కోణంలోనూ చూడకుండా నిష్పక్షిపాతంగా వార్తలు ఇచ్చే ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాని మాత్రం అనుమతించలేదు. సమాచారశాఖ కర్ర పెత్తనం కనపడింది. ఇక కార్యక్రమంలో 50979 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేశారు .అలాగే వివిధ రంగాలలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి గవర్నర్ మెడల్స్ అందజేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో విశేష ప్రతిభ కనబరిచిన సుబ్బు కోటా ప్రతినిది కోటా సుబ్రహ్మణ్యం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. విద్యార్థుల ఆనందోత్సవాలు మధ్య ఈ ఈ కార్యక్రమం జరిగింది.జేఎన్టీయూ లైవ్ లింకు కూడా ఏర్పాటు చేశారు .కానీ సమాచార అధికారులు కొందరు జోక్యం చేసుకుని తమ అనుయాయులను మాత్రమే లోనికి పంపడం వివాదంగా మారింది. దీనిపై గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని మీడియా ప్రతినిధులు తెలిపారు .సమాచార అధికారులు కేవలం ఈ ఒక్క కార్యక్రమమే కాదు. కలెక్టర్ కు సంబంధించిన కార్యక్రమాలు కూడా ఇవ్వడం లేదు. ఇదే అంశంపై వారిని అడిగితే కలెక్టర్ చెప్పారు. మేము చేసాము అనే ధోరణిలో మాట్లాడుతున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.



## ఉమ్మడి జిల్లాల డిసిఓ శైలజకు సత్కారం



**కాకినాడ, జూలై 4 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఉమ్మడి జిల్లాల డిసిఓ, జిల్లా కోఆర్డినేటర్ శైలజను ఆల్ ఇండియా పాఠశాలల తల్లిదండ్రులు అసోసియేషన్ అప్పా చైర్మన్ చంద్రం సారథ్యంలో ఏపీ తెలంగాణ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి విజయసాగర్, జిల్లా కమిటీ సభ్యులు దార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో మిషన్ పరిశోధక విద్యార్థి జాహ్నవికి సన్మానం



**జగ్గయ్యపేట, జూల్కె 4 (తెలుగురాష్ట్రం విలేకరి):** పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కు విచ్చేసిన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన జాహ్నవి అంతరిక్ష పరిశోధన సంస్థ మిషన్‌లో పరిశోధక విద్యార్థిగా ఎంపిక కావడం గర్వకారణమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. జాహ్నవి సాధన పాలకొల్లు మాత్రమే కాకుండా మొత్తం రాష్ట్రానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో జాహ్నవి చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకం. ఇలాంటి ప్రతిభావంతులు రాష్ట్రానికి ఒక విలువైన సంపద. జాహ్నవి మరిన్ని విజయాలు సాధించి, దేశ ఖ్యాతిని ప్రపంచస్థాయిలో నిలిపేలా పరిశోధనల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఇలాంటి ప్రతిభావంత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. యువతకు సైన్స్, ఇన్నోవేషన్ టెక్నాలజీ లో ఆసక్తి పెంచేలా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా జాహ్నవి ఆ స్థాయికి రావటానికి కష్టపడిన విధానాన్ని విద్యార్థినిలకు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాహ్నవిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, గురుకుల పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## 14న పోలవరం, పురుషోత్తపట్నం ఫెర్రీ వేలం పాట

### -ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం, జూలై 4(తెలుగు రాష్ట్రం విలేకరి):** మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరగవలసిన 2025- 26 సంవత్సరం వరకు సంబంధించి పోలవరం మరియు పురుషోత్తపట్నం రేవు పాట మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు తెలియజేశారు. ఈ రేవు పాట పాడే పాటదారులు సంబంధిత పత్రాలు అన్నీ ఉండాలని ఆయన పాతదారులను కోరారు. ఈ బహిరంగ వేలం పాట 14 /7/ 2025 తేదీన మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## ఘనంగా రంగా 78వ జయంతి వేడుకలు



**చింతలపూడి, జూలై 4(తెలుగు రాష్ట్రం విలేఖరి):** చింతలపూడి పట్టణంలో శ్రీ వంగవీటి మోహన రంగా విగ్రహ నిర్మాణ మరియు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి పత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించినటువంటి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 78వ పుట్టినరోజు వేడుకలు చింతలపూడి పాత బస్టాండ్ శ్రీ వంగవీటి మోహనరంగా విగ్రహం దగ్గర నిర్వహించారుఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా రాజకీయాలకు అతీతంగా రాజకీయాలకు సంబంధం లేకుండా కుల మతాలు చూడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేసి ప్రతి ఒక్కరి సమస్యలు తీర్చినటువంటి ఒక వ్యక్తిగా ఒక శక్తిగా అందరి మన్నన లను పొందారని ఆయన సేవలను కొనియాడారు భవిష్యత్తులో కూడా ఆయన ఆశయ సాధనలకై ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు మరి కొంతమంది ప్రముఖులు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న కార్మిక కర్షక పేదలకు అండగా నిలిచి అందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేసిన ఏకైక వ్యక్తి గా శ్రీ వంగవీటి మోహన రంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణ మరియు అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కొత్తపూడి శేషగిరి రావు, ప్రెసిడెంట్ తోట శివ నాగరాజు (నాని), వైస్ ప్రెసిడెంట్ తూము విజయ్ కుమార్, సెక్రెటరీ ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), మంచనపల్లి రాఘవేంద్రరావు, నగర ప్రముఖులు, టిడిపి, జనసేన నాయకులు తాటి అప్పారావు, చీదరాల మధుబాబు, ఆర్నేపల్లి అప్పారావు, గంధం చంటి, తోట పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిగూడెంలో కార్డెన్ సెర్చ్



**చింతలపూడి, జులై 4 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారా తయారీ మరియు అక్రమ విక్రయాలపై చింతలపూడి సిఐ క్రాంతికుమార్, ఎస్ఐ సతీష్ కుమార్ మరియు ఏలూరు జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆవులయ్య, చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్ శుక్రవారం కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుజామున భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ ను సుమారు 460 ఇళ్లలలో పోలీసు అధికారులు తనిఖీల నిర్వహించారు. ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 112 కి, సిఐ నెంబర్ 9440796675 కి సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ అసాంఘిక శక్తుల నిర్మూలన అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేదు. అక్రమ చట్టాలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటాం అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలి



**వి ఆర్ పురం, జులై 4 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా , రంపచోడవరం నియోజకవర్గం ఆర్ పురం మండల పోలవరం నిర్వాసిత ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ని కలసి పోలవరం నిర్వాసితల ప్రధాన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గిరిజనేతరులు అందజేయడం జరిగింది, అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రతి నిర్వాసిత కుటుంబానికి పెరిగిన ధరలకు జి అనుగుణంగా ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం 12 లక్షల రూపాయలు ఇవ్వాలి నిర్వాసితులు కోరుకున్నచోట పునరావాసం ఇల్లు కట్టించి మౌలిక సదుపాయాలు ఉపాధి అవకాశాలు కల్పించాలి ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్య అయిన చివరి గ్రామ సభ జరుగు తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఆర్ /ఆర్ నష్టపరిహారం అందించాలనిప్రతి నిర్వాసిత కుటుంబానికి 2013 భూ సేకరణ చట్టం అనుసరించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలిఇంటి నష్టపరిహారం 2022 స్ట్రక్చర్ వేల్యూ ప్రకారం నష్టపరిహారం అందించాలి పోలవరం ప్రాజెక్ట్ దాని అనుబంధ ప్రాజెక్టుల్లో నిర్వాసితులకు 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం జీవో తీసుకురావాలి ,ఇళ్ళు కట్టుకొనే వారికీ 6.5 లక్షలు ఇవ్వాలని, బీసీ కాలనీ, రేఖపల్లి ఎస్సీ కాలనీ, రామవరం గ్రామాలను ముంపు జాబితా లో చేర్చాలని, రేఖపల్లి గ్రామంకు, నోటిఫికేషన్ ఇచ్చి వ్యవసాయ భూములు కు నష్ట పరిహారం ఇప్పించలని ముంపుకు గురి అవుతున్న గిరిజనేతరులకు తిరువూరు, మైలవరం, నూజివీడు ప్రాంతాలల్లో పునరావాసం కల్పించాలని పై వారి దృష్టికి తీసుకొని వెళ్లి మాకు న్యాయం చేయాలని కోరారు. ఆమె సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నాను. ఈ కార్యక్రమంలో బొర్రా నరేష్, బొర్రా నరసింహ రావు, ముత్యాల సిద్దార్థ్, ముత్యాల చంద్రశేఖర్, ఎమ్ రమేష్, ముత్యాల రావు, కే బాలయ్య, వి సత్యనారాయణ, రేవు సింహాచలం, ముత్యాల బాను, బొర్రా ఆదినారాయణ ,ఎం మధు , ఎం శంకర్రావు ,పెట్టా ముత్యాలరావు,యన్ దుర్గారావు, జి రమణయ్య ,వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా ద్వితీయ మహా సభలను విజయవంతం చేయండి




**చింతలపూడి, జులై 4 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు 5, 6, 7 తేదీలలో విజయవంతం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య కోరారు. చింతలపూడి పట్టణంలో స్థానిక సిపి కార్యాలయంలో జిల్లా మహాసభల ఆహ్వానం సంఘం అధ్యక్షులు మామిల్లపల్లి. వసంతరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ. కృష్ణ చైతన్య మాట్లాడుతూ చింతలపూడి మండలానికి ఘనమైన చరిత్ర ఉందని 84 సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఐదవ తేదీన వేలాది మందితో ప్రదర్శన నిర్వహించి, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతినిధుల సభ ఎర్రగుంటపల్లి గ్రామంలో రాధా గార్డెన్స్ లో రెండు రోజులపాటు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్రానికి, ఏలూరు జిల్లాకి సంబంధించి అనేక విషయాల గురించి చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా పోలవరం గురించి ఈ రాష్ట్రానికి పోలవరం జీవనాడని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని నిర్వాసితులను త్యాగధనులని రాష్ట్ర ప్రభుత్వం పొగుడుతుందని అన్నారు. కానీ నిర్వాసితులకు నష్టపరిహారం అందించి వారికి మెరుగైన సౌకర్యాలు అందించాలని వారికి ఉపాధి కల్పించి ప్యాకేజీ ఇచ్చి వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని దెబ్బతీయటమే లక్ష్యంగా పెట్టుకుందని 1,6,606 కుటుంబాలకు పరిహారం అందించాల్సి ఉండగా కేంద్రం 20వేల కుటుంబాలకు పరిహారం అందించి చేతులు దులుపుకుందని ఆయన అన్నారు. ఒకటో కాంటూరు అని లెక్క చెప్పి 45.67 మీటర్ల ఎత్తులో కడితే కానీ ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకి నీరు అందుతుందని 41 మీటర్ల ఎత్తులో కట్టి పోలవరాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వసంతరావు మాట్లాడుతూ చింతలపూడిలో జరిగే ద్వితీయ మహాసభ వలన చింతలపూడి నుండి సమస్యలు పరిష్కారానికి మార్గం సుగుమవుతుందని ఆయన అన్నారు. చింతలపూడి చింతలపూడిలో ప్రధానంగా చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయాలని ఆయన అన్నారు. ప్రాంతంలో బొగ్గు గలను వెలికి తీసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చింతలపూడిలో బస్సు డిపో ఏర్పాటుచేసి రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే చేయడం వలన చింతలపూడిలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చింతలపూడి నగర పంచాయతీ కావడం వలన ప్రత్యేక డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, మండల కమిటిసభ్యులు ఎస్ కె. కాలేశా, ముల్లగిరి నాగేశ్వరరావు ముల్లగిరి అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ ఇవ్వండి... లేదా టవర్లన్నా పీకేయండి



**వి ఆర్ పురం, జులై 4(తెలుగు రాష్టం విలేఖరి):** వి.ఆర్.పురం మండల పరిధిలో దాదాపు ఏడు బి.ఎస్.ఎన్.ఎల్ సిగ్నల్ టవర్లు ఒక ఎయిర్టెల్ టవర్ దానిలో జియో ఉన్నా... సిగ్నల్స్ లేక మండల ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. అసలే గోదావరి వరదలు వచ్చే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో గోదావరి వరద నీటి పెరుగుదల తరుగుదల విషయాలపై ప్రజలు ఆందోళనలో ఉంటారు. ఈ సమయంలో ఈ ప్రాంతం మొత్తం సెల్ సిగ్నల్స్ ఫుల్లుగా కనబడుతున్నాయి ..కానీ ఫోను వినబడదు. నెట్ అయితే పొద్దాక తిరుగుడే..తిరుగుడు .ఫోన్ పే ,గూగుల్ పే ఏవీ పనిచేయవు.ఇలాంటి సమయంలో ఈవిధంగా ఫోన్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల మండల ప్రజానీకం అయోమయంలో ఉన్నారని అన్నారు.కనీసం సెల్ టవర్ క్రింద కూర్చున్నా సిగ్నల్స్ పనిచేసే పరిస్థితి లేదు.ప్రభుత్వ కార్యాలయాలు సైతం నెట్ పనిచేయక ఉద్యోగస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. టవర్లు పెట్టిన కంపెనీలు వాటికి బాధ్యులను ఇక్కడ ఉంచకపోవడం ఏమిటి అని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు.

## బొర్రంపాలెంలో పీర్ల పండుగ



**టీ.నర్సాపురం, జులై 4 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** పీర్ల పండగ పది రోజులు సందర్భంగా ఈ పండగలో ప్రజలు మూడు తరగతులు రోజు ప్రత్యేకంగా పీర్లను మేళ తాళాలతో ఊరేగింపుగా గ్రామంలో తీసుకెళ్తారు. ప్రజలు కుల మతాలకు అతీతంగా తమ భక్తిని చాటుకుంటూ దేవుళ్లకు పానకం ప్రసాదం ఇచ్చి పీర్ల ముందు పార్ధనలు చేస్తూ ప్రజలు తమ కుటుంబాలు స్నేహితులు బంధువులు పాడిపంటలతో బాగుండాలని కోరికలు నెరవేర్చమని కోరుకుంటారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత తాతల ముత్తాతల నుంచి పీర్ల పండగ ఆచారంగా వస్తుందని. మూడు తరగతుల రోజు ఉపవాసం ఉన్న భక్తులకు వారి కోరికలు నెరవేరాయని గతంలో పిల్లలు లేని దంపతులు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉపవాసం ఉన్న దంపతులు పీర్లకు మొక్కుబడి చెల్లించుకున్న వారికి పిల్లలు పుట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ పకీర్, షేక్ మీరావలి, షేక్ సిద్దయ్య, షేక్ మస్తాన్ సాబ్, షేక్ హుస్సేన్,షేక్ హసన్, షేక్ కలీషా, షేక్ ఇస్లాం, షేక్ ఇస్లా, గ్రామస్తులు పాల్గొన్నారు

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా రంగా జయంతి



**ముమ్మిడివరం, జూలై (తెలుగు రాష్ట్రం విలేకరి):** ముమ్మిడివరం మండలంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు లంకతల్లెమ్మ గుడి సెంటర్ నందు జనసేన టౌన్ అధ్యక్షులు కర్రా దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పాలు మరియు బ్రెడ్ లను పంచారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం అన్నా క్యాంటీన్ నందు ఉదయం అల్పాహారంతో పాటుమధ్యాహ్నం, సాయంత్రం భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గోదాశి నాగేశ్వరరావు, చెల్లిఅశోక్, తాడి జానకిరామ్, గుద్దటి విజయ్, దూడల స్వామి, పోలిశెట్టి కృష్ణ, యేడిద దొరబాబు, మాదాల పరంకుశం, చింతలపూడి పల్లంరాజు, ములపర్తి బాలకృష్ణ, విళ్ల వీరాస్వామి, వీరా శ్రీనివాస్, నిమ్మకాయల వీరబాబు, పాయసం సాయి, గణేశుల శ్రీను, గాలిదేవర మూర్తి (బుల్లి), బాణాల అజయ్, పెన్నాడ తేజ, జగతా శివ, వక్కపట్ల బ్రదర్స్ నిమ్మకాయల నాని, గాలిదేవర ముఖేష్ జగతా సతీష్ జగతా శివ,పులిమే గోపి, కోళ్ల శ్రీను, కాపు యువత, రంగా అభిమానులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
జులై 05,
శనివారం 2025


# జేమీ స్మిత్, హ్యారీ బ్రూక్ సెంచరీలు...
## భారీ స్కోరు దిశగా ఇంగ్లండ్

- టీమిండియా భారీ స్కోరుకు ఇంగ్లండ్ దీటైన బదులు
- హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ అద్భుత సెంచరీలు
- 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఇంగ్లండ్
- ఆరో వికెట్‌కు బ్రూక్-స్మిత్ అజేయ భాగస్వామ్యం
- మూడు వికెట్లతో రాణించిన మహమ్మద్ సిరాజ్
- తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగుల భారీ స్కోరు



టీమిండియాతో జరుగుతున్న రెండో టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్ అద్భుత సెంచరీలతో చెలరేగారు. భారత బౌలర్లు ఆరంభంలోనే విరుచుకుపడి ఇంగ్లండ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చినప్పటికీ, ఈ ఇద్దరూ అసాధారణ పోరాటంతో జట్టును ఆదుకున్నారు. భారత తొలి ఇన్నింగ్స్ భారీ స్కోరుకు దీటుగా బదులిస్తూ, తమ జట్టును పటిష్ట స్థితిలో నిలిపారు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో... తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లండ్ ఒకానొక దశలో 84 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. ఓపెనర్లు డకెట్, పోప్ డకౌట్ కాగా, రూట్, కెప్టెన్ స్టోక్స్ కూడా స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ మూడు వికెట్లతో ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీయగా, ఆకాశ్ దీప్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆరో వికెట్‌కు ???? కట్టిన హ్యారీ బ్రూక్ (121 బ్యాటింగ్), జేమీ స్మిత్ (152 బ్యాటింగ్) అద్భుతంగా పోరాడారు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి, అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ముఖ్యంగా స్మిత్ కేవలం 157 బంతుల్లోనే 19 ఫోర్లు, 3 సిక్సర్లతో 152 పరుగులు సాధించడం విశేషం. బ్రూక్ కూడా నిలకడగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరి పోరాటంతో ఇంగ్లండ్ తేరుకుంది. ప్రస్తుతం ఇంగ్లండ్ 5 వికెట్ల నష్టానికి 331 పరుగులు చేసి, భారత్ స్కోరుకు ఇంకా 256 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు, శుభ్‌మన్ గిల్ (269) డబుల్ సెంచరీతో కదం తొక్కడంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు సాధించిన విషయం తెలిసిందే.

## మాజీ వరల్డ్ నంబర్ 1కు షాక్.. తొలిసారి నాలుగో రౌండ్‌లో రష్యన్ స్టార్



వింబుల్డన్‌లో ఫేవరెట్లకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. మహిళల సింగిల్స్‌లో నవొమి ఒసాకా అనూహ్యంగా మూడో రౌండ్‌లోనే వెనుదిరిగింది. మూడేళ్ల తర్వాత వింబుల్డన్ ఆడుతున్న ఈ మాజీ వరల్డ్ నంబర్ 1కు అనస్టాసియా పవ్లిచెంకోవా(రష్యా) షాకిచ్చింది. మూడు సెట్లపాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ఒసాకా తొలి సెట్ గెలుపొందినప్పటికీ అదే జోరు చూపలేకపోయింది. రెండో సెట్‌లో పుంజుకున్న అనస్టాసియా విజేతగా నిలిచింది. దాంతో ఉసూరుమంటూ నిష్క్రమించింది ఆసియా టెన్నిస్ స్టార్. నాలుగు గ్రాండ్‌స్లామ్స్ విజేత ఒసాకా వింబుల్డన్‌లో మూడో రౌండ్ దాటలేకపోయింది. 53వ ర్యాంకర్ అనస్టాసియా ధాటికి నిలువలేకపోయింది. తొలి సెట్‌ను ఒసాకా 3-6తో సులువుగా గెలుపొందింది. ఆ తర్వాత అనస్టాసియా తన అసలైన గేమ్‌తో విరుచుకుపడి 6-4, 6-4తో రెండు సెట్లలో పైచేయి సాధించింది. తదుపరి రౌండ్‌లోనూ ఇదే ఉత్సాహంతో చెలరేగాలని భావిస్తున్నట్టు చెప్పిందీ 2021లో ఫ్రెంచ్ ఓపెన్ రన్నరప్ అయిన రష్యా క్రీడాకారిణి. తొమ్మిదేళ్లలో అనస్టాసియా నాలుగో రౌండ్‌కు చేరడం ఇదే తొలిసారి. 'నేను కచ్చితంగా గెలుస్తానని అనుకున్నా. కానీ, అనస్టాసియా అద్భుతంగా ఆడింది. నేను మరింత మెరుగవ్వాలి. వింబుల్డన్‌లో ముందడుగు వేసేందుకు నేను చాలా కష్టపడ్డాను. కానీ, రెండుసెట్లలో అత్యుత్తమంగా ఆడలేకపోయాను అని మ్యాచ్ అనంతరం చెప్పింది. గతంలో యూఎస్ ఓపెన్, రెండుసార్లు ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఛాంపియన్ అయిన ఒసాకా పునరాగమనం తర్వాత నిరాశపరుస్తోంది. గాయం నుంచి కోలుకొని ఈ ఏడాది ఆల్ ఇంగ్లండ్ క్లబ్ టోర్నీతో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయింది.

## బంగ్లాదేశ్ పర్యటనపై అనిశ్చితి..
### టీ20 వరల్డ్ కప్ ప్రాక్టీస్ సంగతేంటీ..!



ఇంగ్లండ్ పర్యటన తర్వాత భారత క్రికెట్ జట్టు టీ20 వరల్డ్ కప్ 2026 సన్నాహక మ్యాచ్‌లతో బిజీగా ఉండనుంది. అయితే.. టీమిండియా, బంగ్లాదేశ్‌ల మధ్య జరగాల్సిన సిరీస్‌పై సందిగ్ధం నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టులో బంగ్లాదేశ్ గడ్డపై భారత జట్టు వన్డే, టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకూ భారత క్రికెట్ నియంత్రణ మండలి నుంచి ఎటువంటి స్పందన లేదు. అయితే.. బంగ్లాదేశ్ బోర్డు మాత్రం సిరీస్‌ను రీషెడ్యూల్ అవుతుందనే నమ్మకంతో ఉంది. ఇరుదేశాల మధ్య సఖ్యత లేనందున రెండు జట్ల మధ్య జరగాల్సిన ఆరు మ్యాచ్‌ల వైట్ బాల్ సిరీస్ రద్దు అవుతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. నిరుడు బంగ్లాలో చెలరేగిన అల్లర్లలో హిందువుల ఊచకోత అనంతరం.. ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు స్తంభించాయి. బంగ్లాలో తయారైన రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్డ్ ఫుడ్‌పై భారత ప్రభుత్వం పరిమితులను ప్రకటించింది. ఈ ప్రభావం ద్వైపాక్షిక సిరీస్ నిర్వహణపై పడింది. ముందస్తుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు వెళ్లాల్సింది. పొట్టి ప్రపంచకప్ సంసిద్ధత కోసం అక్కడ మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడాల్సింది. కానీ, ఇప్పుడు సిరీస్‌పై నీలినీడలు కమ్ముకున్నాడు. దాంతో.. టీమిండియా ప్రాక్టీ మ్యాచ్‌లు లేకుండానే వచ్చే ఏడాది జరుగబోయే పొట్టి వరల్డ్ కప్ ఆడాల్సి రావచ్చు. ఇండియా చివరిసారిగా జనవరిలో ఇంగ్లండ్‌తో పొట్టి సిరీస్ ఆడింది.

# సాహో శుభ్‌మన్

### ద్వి శతకంతో చెలరేగిన గిల్
### రాణించిన జడేజా, సుందర్
### భారత్ తొలి ఇన్నింగ్స్ 587/10

**శుభ్‌మన్ గిల్ (269) ద్వి శతకంతో చెలరేగాడు. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) తోడుగా శుభ్‌మన్ గిల్ భారత్‌కు భారీ అందించాడు!. ఇంగ్లాండ్ బౌలర్లను అలవోకగా ఆడుకున్న శుభ్‌మన్ గిల్ కెరీర్ అత్యధిక స్కోరుతో పాటు ఇంగ్లాండ్ గడ్డపై అత్యధిక స్కోరు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. కెప్టెన్‌గా రెండో టెస్టులోనే ద్వి శతకం బాదిన గిల్.. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌కు భారీ స్కోరు అందించాడు.**



బర్మింగ్‌హామ్ ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ ఇండియా పైచేయి కొనసాగుతుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269, 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సలు) ద్వి శతకంతో చెలరేగాడు. తొలి రోజు సెంచరీతో మెరిసిన శుభ్‌మన్.. రెండో రోజు టెస్టుల్లో తొలిసారి డబుల్ శతకం సాధించాడు. రవీంద్ర జడేజా (89, 137 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (42, 103 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్)లు విలువైన ఇన్నింగ్స్‌లతో రాణించారు. రవీంద్ర జడేజాతో 203 పరుగులు, వాషింగ్టన్ సుందర్‌తో 144 పరుగుల భాగస్వామ్యాలు నిర్మించిన శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు భారీ స్కోరు అందించాడు.

### ద్వి శతక సేనాని

ఓవర్‌నైట్ స్కోరు 114తో రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన శుభ్‌మన్ గిల్ అద్భుత ఇన్నింగ్స్ నమోదు చేశాడు. దూకుడుగా, వేగంగా పరుగులు రాబట్టిన గిల్ మరో 155 పరుగులు జోడించాడు. ఈ క్రమంలో గిల్ పలు మైలురాళ్లు దాటేశాడు. టెస్టుల్లో వ్యక్తిగత అత్యధిక స్కోరుతో పాటు ఇంగ్లాండ్ గడ్డపై అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాడిగా, కెప్టెన్‌గా రికార్డులు తిరగరాశాడు. 17 ఫోర్లతో 263 బంతుల్లో 150 పరుగుల మార్క్ చేరుకున్న గిల్.. 21 ఫోర్లు, రెండు సిక్సర్లతో 311 బంతుల్లో తొలి డబుల్ సెంచరీ సాధించాడు. 29 ఫోర్లు, మూడు సిక్సర్లతో 348 బంతుల్లో 250 పరుగుల మార్క్ చేరుకుని ఔరా అనిపించాడు. ఇంగ్లాండ్ గడ్డపై చెత్త గణాంకాలతో సిరీస్‌ను మొదలెట్టిన గిల్.. వరుస టెస్టుల్లో శతక మోగించాడు. భారత్ స్కోరు 95/2తో 23.3 ఓవర్లో క్రీజులోకి వచ్చిన గిల్ ..143.3 ఓవర్లో నిష్క్రమించాడు. అప్పటికి భారత్ స్కోరు 574 పరుగులు.

### మెరిసిన జడేజా, సుందర్

శుభ్‌మన్ గిల్‌కు స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చక్కగా సహకరించారు. ఈ ఇద్దరితో కీలక భాగస్వామ్యాలు నిర్మించిన గిల్.. భారత్‌ను తిరుగులేని స్థానంలో నిలిపాడు. ఓవర్‌నైట్ బ్యాటర్ రవీంద్ర జడేజా (89) ఆరు ఫోర్లతో 80 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. శతకం వైపు సాగుతున్న జడేజా వికెట్ కోల్పోయినా.. భారత్ దూకుడు తగ్గించలేదు. వాషింగ్టన్ సుందర్ (42) క్రీజులో కుదురుకున్నాడు. చక్కగా స్ట్రయిక్ రొటేట్ చేయటంతో పాటు ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. జో రూట్ మాయకు సుందర్ అర్థ సెంచరీ ముంగిట వికెట్ కోల్పోయాడు. ఆ తర్వాత టెయిలెండర్లు ఎవరూ పెద్దగా ఆకట్టుకోలేదు. ఆకాశ్ దీప్ (6), మహ్మద్ సిరాజ్ (8) తేలిపోగా.. ప్రసిద్ కృష్ణ (5 నాటౌట్) అజేయంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 151 ఓవర్లలో భారత్ 587 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ (3/167), క్రిస్ వోక్స్ (2/81), బ్రైడన్ కార్స్ (2/83) రాణించారు.

### ఈసారి అదుర్స్

తొలి టెస్టులో భారీ స్కోరు అవకాశాలను చేజార్చుకున్న భారత్.. బర్మింగ్‌హామ్‌లో అదరగొట్టింది. లీడ్స్‌లో వరుసగా 41 పరుగులకే ఏడు వికెట్లు, 31 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన గిల్ సేన.. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో పొరపాటును దిద్దుకుంది. 211/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న టీమ్ ఇండియా.. చివరి ఐదు వికెట్లకు ఏకంగా 371 పరుగులు జోడించింది. ఆఖరు ఐదు వికెట్లకు భారత్ చేసిన అత్యధిక పరుగులు ఇవే కావటం గమనార్హం. 2013 కోల్‌కత టెస్టులో వెస్టిండీస్‌పై చేసిన 370 పరుగులే ఇప్పటివరకు అత్యధికం. రెండో టెస్టులో గిల్‌సేన ఈ రికార్డును బద్దలుకొట్టింది. భారత ఇన్నింగ్స్‌లో నమోదైన భారీ భాగస్వామ్యాలు (ఆరో వికెట్‌కు 203, ఏడో వికెట్‌కు 144) సైతం ఆఖరు వికెట్లలోనే రావటం విశేషం.

### స్కోరు వివరాలు :

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) స్మిత్ (బి) స్టోక్స్ 87, కెఎల్ రాహుల్ (బి) వోక్స్ 2, కరుణ్ నాయర్ (సి) బ్రూక్ (బి) కార్స్ 31, శుభ్‌మన్ గిల్ (సి) పోప్ (బి) టంగ్ 269, రిషబ్ పంత్ (సి) క్రాలీ (బి) బషీర్ 25, నితీశ్ కుమార్ రెడ్డి (బి) వోక్‌నస 1, రవీంద్ర జడేజా (సి) స్మిత్ (బి) టంగ్ 89, వాషింగ్టన్ సుందర్ (బి) రూట్ 42, ఆకాశ్ దీప్ (సి) డకెట్ (బి) బషీర్ 6, మహ్మద్ సిరాజ్ (స్టంప్డ్) స్మిత్ (బి) బషీర్ 8, ప్రసిద్ కృష్ణ నాటౌట్ 5, ఎక్స్‌ట్రాలు : 22, మొత్తం : (151 ఓవర్లలో ఆలౌట్) 587.

**వికెట్ల పతనం :** 1-15, 2-95, 3-161, 4-208, 5-211, 6-414, 7-558, 8-574, 9-574, 10-587.

బౌలింగ్ : క్రిస్ వోక్స్ 25-6-81-2, డ్రైడన్ కార్స్ 24-3-83-1, జోశ్ టంగ్ 28-2-119-2, బెన్ స్టోక్స్ 19-0-74-1, షోయబ్ బషీర్ 45-2-167-3, జో రూట్ 5-0-20-1, హ్యారీ బ్రూక్ 5-0-31-0.



## రోడ్డు ప్రమాదంలో ప్రముఖ ఫుట్‌బాల్ ప్లేయర్ మృతి

రోడ్డు ప్రమాదంలో స్టార్ ఫుట్ బాల్ ప్లేయర్.. ఫార్వర్డ్ డియాగో జోటా (28) కన్ను మూశారు. ఈ ప్రమాదంలో అతని సోదరుడు ఆండ్రే ఫెలిప్ (26) కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఫార్వర్డ్ డియాగో జోటా లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్, పోర్చుగల్ నేషనల్ ఫుట్ బాల్ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. స్పెయిన్‌లోని జమోరా సమీపంలో జూలై 3, రాత్రి %ూ%-52 హైవేలో 65వ కిలోమీటర్ వద్ద వారు ప్రయాణిస్తున్న కారుకు యాక్సిడెంట్ జరిగింది. ఇందులో ఈ ఘోరమైన కారు ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగడంతో అన్నదమ్ములు ఇద్దరు అక్కడిక్కడే మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ విషాద వార్తలు ఫుట్‌బాల్ ప్రేమికులను షాక్ కు గురి చేశాయి. ఇదిలా ఉంటే జోటా పది రోజుల క్రితమే వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## సిరీస్ సాధిస్తారా?
### భారత్, ఇంగ్లాండ్ మహిళల మూడో టీ20 నేడు



లండన్ : ఇంగ్లాండ్ గడ్డపై టీమ్ ఇండియా అమ్మాయిలు చారిత్రక సిరీస్ విజయం ముంగిట నిలిచారు. ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో భారత మహిళలు 2-0తో ఆధిక్యంలో నిలిచారు. తొలి రెండు మ్యాచుల్లో ఏకపక్ష విజయాలు సాధించిన హర్మన్‌ప్రీత్ సేన.. నేడు మూడో టీ20లోనూ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఇంగ్లాండ్ గడ్డపై టీ20 సిరీస్‌కు అడుగు దూరంలో నిలిచిన భారత్ నేడు మ్యాచ్‌లో హాట్ ఫేవరేట్. స్మృతీ మంధాన, జెమీమా రొడ్రిగస్, ఆమన్‌జ్యోత్ సహా షెఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్ మంచి ఫామ్‌లో ఉన్నారు. బ్యాట్‌తో, బంతితో సమిష్టిగా రాణిస్తున్న అమ్మాయిలు హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. మరోవైపు వరుస ఓటముల నైరాశ్యంలో పడిన ఇంగ్లాండ్.. కెప్టెన్ నటాలీ సీవర్ సేవలను కోల్పోయింది. రెండో టీ20లో గాయపడిన సీవర్ నేడు అందుబాటులో ఉండటం లేదు. ఓపెనర్ టామీ బ్యూమోంట్ నాయకత్వంలో ఇంగ్లాండ్ సిరీస్‌పై ఆశలు సజీవంగా నిలుపుకోవాలని చూస్తుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సైతం గాయంతో గత మ్యాచ్‌కు దూరమైంది. నేడు మ్యాచ్‌లో ఆమె ఆడేది అనుమానంగానే కనిపిస్తోంది. లండన్‌లోని ది ఓవల్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మూడో టీ20 రాత్రి 11.05 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆరంభం కానుంది.

## మెరిసిన తెలంగాణ ఐస్ స్కేటర్స్
### జాతీయ పోటీల్లో సిల్వర్ మెడల్ కైవసం



హైదరాబాద్ : డెహ్రాడూన్‌లో జరిగిన 20వ జాతీయ షార్ట్ ట్రాక్ ఐస్ స్కేటింగ్ పోటీల్లో తెలంగాణ ఓవరాల్ రన్నరప్‌గా నిలిచింది. మహారాష్ట్ర ఏడు స్వర్ణాలతో అగ్రస్థానంలో నిలువగా.. ఐదు పసిడి పతకాలతో తెలంగాణ సిల్వర్ మెడల్ సాధించింది. గురువారం ఎల్బీ స్టేడియంలోని తన కార్యాలయంలో జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలంగాణ ఐస్ స్కేటర్లు నయనశ్రీ, ప్రణవ్ మాధవ్, ఆరుశ్, మహన్య రెడ్డి, అన్విత్, సన్నిత రెడ్డి, చానస్య, సుహాన్‌లను శాట్జ్ చైర్మెన్ కే.శివసేనా రెడ్డి అభినందించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఫోటో క్లిక్


### వర్ష బొల్లమ్మ



## 'పుష్ప 2' రికార్డు బ్రేక్ చేసిన

# 'హరి హర వీరమల్లు'..

## 24 గంటల్లోనే రికార్డుల మోత!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది. ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ స్టైల్, డైలాగ్‌లు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

# భోనీకపూర్ ఇంట్లో పెళ్లి సందడి!



బోనీకపూర్ మొదటి భార్య కుమార్తె అర్జున్ కపూర్ సోదరి అన్షులకు పెళ్లంట! తన చిరకాల ప్రియుడు రోహన్ ఠక్కర్ తో అన్షుల తన నిశ్చితార్థం గురించి అధికారికంగ ప్రకటించింది. అతడు నేలపై మోకరిల్లి తన ప్రేయసికి ప్రేమను వ్యక్తం చేస్తూ డైమండ్ రింగ్ తొడిగిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. న్యూయార్క్ నగరంలోని సెంట్రల్ పార్క్ లో ప్రియుడి ప్రపోజల్ ఫోటోలను అన్షులా కపూర్ ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఈ పోస్ట్ కి చాలా ప్రేమ దక్కింది. వెంటనే ఆలియా భట్, ప్రియాంక చోప్రా అన్షులా కపూర్ కు తమ లవ్ ని విషెస్‌ను పంపారు.రోహన్ అలా అందంగా ప్రపోజ్ చేస్తుంటే, అన్షులాలో ఆనందం ఆవర్ణం కాగా, తనను తాను మైమరిచిపోయి కనిపించింది. సెంట్రల్ పార్క్‌లోని చారిత్రాత్మక కోట సమీపంలో పియర్ షేప్ వజ్రపు ఉంగరాన్ని అతడు అన్షుల వేలికి తొడిగాడు. అన్షులా కపూర్ కి జాన్వీ కపూర్, ఖుషి కపూర్ కి ఉన్నంత ఫోకస్ లేదు. అన్షులా పూర్తిగా రిజర్వ్ డ్.. నటనా రంగంలోకి కూడా రాలేదు. ఒక స్టార్ ప్రొడ్యూసర్ కుమార్తె, ఒక యంగ్ హీరో సోదరిగా మాత్రమే సెలబ్రిటీ ప్రపంచం గుర్తిస్తుంది. అన్షులాకు జాన్వీ, ఖుషి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫిష్ వెంకట్‌కి ప్రభాస్ సాయం..

## ఆపరేషన్‌కి అవసరమైనంత సాయం చేస్తా !



తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన కామెడీతో ప్రేక్షకులకి దగ్గరైన నటుడు ఫిష్ వెంకట్. వీవీ వినాయక్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'ఆది' సినిమాలో "తొడకొట్టు చిన్నా" అనే డైలాగ్‌తో గుర్తింపు పొందిన వెంకట్, ఆ తరువాత వరుసగా అనేక టాప్ హీరోల సినిమాల్లో తనదైన కామెడీ టైమింగ్‌తో మంచి పేరు సంపాదించుకున్నారు. అయితే ఇటీవల ఆయన ఆరోగ్యం ఏమంత బాగుండడం లేదు. వెంకట్ గత 9 నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చికిత్స తీసుకుంటున్నారు. ఇటీవల పరిస్థితి మరింత విషమించడంతో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఆయన కిడ్నీ సంబంధిత సమస్యలతో పాటు షుగర్, బీపీ వంటి వ్యాధులతోనూ బాధపడుతున్నారు. గతంలో, ఆయన గాంధీ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నప్పుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఆ సమయంలో ఆయన కోలుకున్నారు. కొంతకాలం ఆరోగ్యంగానే ఉన్నారు. ఈ మధ్య మళ్లీ తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స తీసుకుంటున్నాడు. ఫిష్ వెంకట్ చికిత్స కోసం సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన భార్య, కూతురు వేడుకుంటున్నారు. వైద్యుల ప్రకారం, ఫిష్ వెంకట్‌కు సరైన చికిత్స అందిస్తే, ఆయన బతికే అవకాశం ఉంది. ప్రస్తుతం, కిడ్నీ సమస్యకు డయాలసిస్ చేయించుకుంటున్నారు, అయితే ఆయన పరిస్థితి మరింత క్షీణించింది. ఫిష్ వెంకట్‌ను బతికించేందుకు కిడ్నీ మార్పిడి తప్పనిసరిగా చేయాలి. అలా చేయగలిగితే ఆయన బతికే అవకాశాలు ఉండవచ్చు అని వైద్యులు చెప్పారు.ఇక తాజాగా వెంకట్ కూతురు మీడియాతో మాట్లాడుతూ.. నాన్న బ్రతకాలంటే కిడ్నీతప్పనిసరిగా మార్చాలి. మా ఇంట్లో వాళ్ల బ్లడ్‌తో నాన్నది మ్యాచ్ కావడం లేదు. కిడ్నీ మార్పుకి రూ.50లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అయితే అంత మొత్తం చెల్లించేందుకు ప్రభాస్ సిద్ధంగా ఉన్నారని వెంకట్ కూతురు తెలిపింది. ప్రభాస్ అసిస్టెంట్ కాల్ చేసి కిడ్నీ ఇచ్చే దాత ఎవరైన ఉంటే ఏర్పాట్లు చేసుకోండి. ఆపరేషన్‌కి కావల్సిన డబ్బులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు ఫిష్ వెంకట్ కూతురు తెలిపింది.

# ఆ మూవీ నా కెరీర్లోనే స్పెషల్



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ ప్రస్తుతం జన నాయగన్ అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వెళ్లే ముందు చేయబోతున్న సినిమా కావడంతో జన నాయగన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో మంచి హిట్ అందుకుని ఆ తర్వాత రాజకీయాలపై ఫుల్ ఫోకస్ చేయాలని చూస్తున్నారు విజయ్.జన నాయగన్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తున్నారు. గతంలో విజయ్ తో కలిసి పూజా బీస్ట్ సినిమాలో నటించగా ఇప్పుడు మరోసారి జన నాయగన్ లో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రముఖ నటి ప్రియమణి కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా జన నాయగన్ సినిమాలో భాగమవడంపై ప్రియమణి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.జన నాయగన్ సినిమాలో విజయ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పిన ప్రియమణి, ఈ సినిమా తన కెరీర్లో చాలా స్పెషల్ మూవీ అని, జన నాయగన్ లో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, ఈ సినిమా నటిగా తనలోని కొత్త యాంగిల్ ను చూపిస్తుందని ఆమె రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరగడంతో పాటూ ఆమె చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఎంతో పవర్‌ఫుల్ కథతో మరిన్ని అద్భుతమైన పెర్ఫార్మెన్సులతో తెరకెక్కుతున్న జన నాయగన్ లో ప్రేమలు ఫేమ్ మమిత బైజు కీలక పాత్రలో నటిస్తున్నారు. రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫస్ట్ రోర్ పేరిట గ్లింప్స్ రిలీజవగా, ఆ వీడియోకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఈ సినిమా టాలీవుడ్ మూవీ భగవంత్ కేసరికి రీమేక్ అని వార్తలు వినిపిస్తున్నాయి

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339